RNI NO. TELTEL/2022/83470 ●manasakshi.in

# మనసాక్షి

మీకోసం

తెలుగు దినపత్రిక ఎడిటర్: మల్లె నాగిరెడ్డి

## గ్రామాల్లో మొదలైన సంక్రాంతి సందడి







ఆగని బంగారం పరుగులు
రోజురోజుకూ గరిష్ఠ ధరలు నమోదు

నల్గొండ హైదరాబాద్ సంపుటి : 4. సంచిక :111 బుధవారం 14 జనవరి 2026 పేజీలు 8 వెల: రూ. 1.00 epaper.manasakshi.in



# రికార్డు స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు

**70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**

**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్:,మనసాక్షి:** ధాన్యం కొనుగోలులో తెలంగాణ రికార్డు సృష్టించిందని పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ముందెన్నడూ లేని రీతిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రికార్డు నెలకొల్పిందని అన్నారు. 2025-26 ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం ముందెన్నడూ లేని రీతిలో 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసిందని అన్నారు. గతంలో కొనుగోలు చేసిన 70.2 లక్షల మెట్రిక్ టన్నుల రికార్డును ఈ ఖరీఫ్ సీజన్‌లో అధిగమించిందని చెప్పారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో చారిత్రక మైలురాయి అని అభివర్ణించారు. పౌరసరఫరాల శాఖ, నీటిపారుదల శాఖలు సమన్వయం చేసుకోవడంతోపాటు రాష్ట్ర రైతుల భాగస్వామ్యంతోనే ఈ రికార్డు సాధ్యమైందని స్పష్టం చేశారు. ధాన్య సంపదకు ప్రతీకగా నిలిచే సంక్రాంతి పండగ చేసుకుంటున్న రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రభుత్వం కొనుగోలు చేసిన 70.82 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 32.45 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దొడ్డు రకం కాగా, 38.37 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలని మంత్రి వివరించారు. తెలంగాణలో సాధించిన దిగుబడికిగాను రాష్ట్రవ్యాప్తంగా 13.97 లక్షల మంది రైతులకు మద్దతు ధర అందించామన్నారు.

# మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు




**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటర్ల తుదిజాబితా ప్రకటన**

**26,80,014 మంది మహిళా ఓటర్లతో వారిదే అగ్రస్థానం**

**నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు**

**రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలకశాఖ కసరత్తు ముమ్మరం చేసింది. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత నోటిఫికేషన్ విడుదల కానుంది. జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్లు, ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల రిజర్వేషన్లను ఖరారు**

**హైదరాబాద్:,మనసాక్షి:** తెలంగాణలో త్వరలో మున్సిపల్ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది. ఎన్నికలు జరగనున్న మున్సిపాలిటీలు, కార్పొరేషన్లలో 52,43,023 మంది ఓటర్లు ఉన్నట్లు వెల్లడించింది. వీరిలో 25,62,369 మంది పురుష ఓటర్లు కాగా.. 26,80,014 మంది మహిళా ఓటర్లు, 640 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు ఉన్నారు. పట్టణ స్థానిక సంస్థల్లో పురుషుల కంటే మహిళా ఓటర్లే అధికంగా ఉండటం గమనార్హం. నిజామాబాద్ కార్పొరేషన్‌లో అత్యధికంగా 3,48,051 మంది ఓటర్లు ఉండగా.. కొత్తగూడెం కార్పొరేషన్‌లో అత్యల్పంగా 1,34,775 మంది ఓటర్లు ఉన్నారు. ఆదిలాబాద్ మున్సిపాలిటీలో అత్యధికంగా 1,43,655 మంది ఓటర్లు ఉండగా.. అమరచింత మున్సిపాలిటీలో అత్యల్పంగా 9,147 మంది ఓటర్లు ఉన్నారు. రాష్ట్రంలో పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల కోసం పురపాలకశాఖ కసరత్తు ముమ్మరం చేసింది. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత నోటిఫికేషన్ విడుదల కానుంది. జనాభా ప్రాతిపదికన వార్డులు, డివిజన్లు, ఆయా మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల రిజర్వేషన్లను ఖరారు చేయనున్నారు. మొత్తం ఎన్నికల పర్వంలో రిజర్వేషన్ల ప్రక్రియ అత్యంత కీలకం కావడంతో అధికారులు దీనిని సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నారు. రాష్ట్రంలో గడువు ముగిసిన 117 మున్సిపాలిటీలు, 6 కార్పొరేషన్ల ఎన్నికలకు రంగం సిద్ధమైన సంగతి తెలిసిందే.

## ప్రజల దృష్టి మరల్చడానికే సిట్ ఏర్పాటు



**కాంగ్రెస్ పార్టీ అక్రమాలపై ఎందుకు దర్యాప్తు చేయరు? భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్**

**హైదరాబాద్:,మనసాక్షి:** పాలన వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మరల్చడానికే రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సిట్? ఏర్పాటు చేసిందని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ అన్యాయాలు, అక్రమాలపై సిట్‌ను ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. ఓ టీవీ ఛానల్ ప్రసారం చేసిన కథనానికి.. అనేక ఇతర ఛానళ్లు, డిజిటల్ మీడియాలపై సిట్ వేయడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ పార్టీ అంతర్గత కుమ్ములాటలు, అక్రమాలు, అవినీతిని దాయడానికే ఇలాంటి గారడీలు చేస్తున్నారని ఆరోపించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు."కాంగ్రెస్ ప్రభుత్వంలో అనేక దారుణాలు జరుగుతున్నాయి. కొందరు ఓ పారిశ్రామికవేత్త తలకు తుపాకి పెట్టి రూ.300 కోట్లు డిమాండ్ చేస్తే.. దానిపై విచారణ చేయడానికి సిట్ ఉండదు. ఇసుక దందాల్లో రూ.కోట్లు దండుకుంటుంటే... హైదరాబాద్ శివార్లలో రూ.వందల కోట్ల భూకబ్జాలకు పాల్పడితే సిట్ ఏదీ? ఓ జాతీయ రహదారి గుత్తేదారును మారణాయుధాలతో బెదిరిస్తే విచారణ ఎందుకు జరిపించడం లేదు. కస్తూర్బా పాఠశాలల్లో బంకర్ బెడ్ల కొనుగోలులో అక్రమాలపై దర్యాప్తు ఎందుకు చేపట్టడంలేదు. రూ.వందల కోట్ల లిక్కర్ కుంభకోణంపై ఎందుకు మౌనంగా ఉన్నారు" అని కేటీఆర్ ప్రశ్నించారు.




# కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశం లేదు

బిఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యతు లేదు...రాదు
కెసిఆర్ కుటుంబ అవినీతిపై కవిత వ్యాఖ్యలే నిదర్శనం
మీడియాతో పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్




# వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే

**ఒక్క కరిచినా అందుకు బాధ్యత వహించాల్సిందే**

**అందుకు విధించే జరిమానాలకు సిద్ధంగా ఉండండి**

**వీధి కుక్కలకు ఆహారం పెట్టేవారు కూడా దోషులే**

**ఘాటు హెచ్చరిక చేసిన సుప్రీం కోర్టు**

ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా అని ప్రశ్నించింది. ఇక, వీధికుక్కలకు ఆహారం పెట్టే వారి గురించి మాట్లాడుతూ.. మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే.. వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని అంటున్నారు.





# కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర

**రూ.250 కోట్లకుపైగా నిధులతో పనులు**

**సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణ**

**మేడారం జాతర ఏర్పట్లపై మంత్రులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీతక్క**

# మున్సిపల్ ఎన్నికల్లో ఒంటరిగానే భాజపా పోటీ



**హైదరాబాద్:,మనసాక్షి:** మున్సిపల్ ఎన్నికల్లో ఒంటరిగానే పోటీ చేస్తామని తెలంగాణ భాజపా అధ్యక్షుడు రామచందర్‌రావు తెలిపారు. తమ పార్టీకి ఎవరైనా మద్దతిస్తే స్వాగతిస్తామన్నారు. జనసేన రాజకీయ పార్టీ అని.. పోటీ చేస్తే తప్పేముందని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు."భాజపా ఎదుగుదలను కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు అంగీకరించకుండా ఏదేదో మాట్లాడుతున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు గులాబీ పార్టీకి అభ్యర్థులే దొరకలేదు. పంచాయతీ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించాం. మున్సిపల్ ఎన్నికల్లోనూ సత్తా చాటుతాం. ఎంపీలు వారి నివాసాల్లో సమావేశం కావడంలో తప్పేముంది. నాకు వ్యతిరేకంగా భేటీ అయ్యారన్న విషయంపై సమాచారం లేదు. కవిత పార్టీ పెడతారో లేదో తెలియదు" అని రామచందర్‌రావు వ్యాఖ్యానించారు.




# విజయవాడ రహదారిలో కొనసాగుతున్న రద్దీ

**భారీగా వాహనాల రాకతో ట్రాఫిక్ జామ్**

**హైదరాబాద్:,మనసాక్షి:** సంక్రాంతి సెలవులు రావడంతో పట్నం పల్లె బాట పట్టింది. శనివారం నుంచే స్కూళ్లకు సెలవులు ప్రకటించడంతో ఆదివారం వరకు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు కిటకిటలాడాయి. ఎల్బీ నగర్, ఎంజీబీఎస్, జేబీఎస్, శివారులోని ఉప్పల్ రింగ్ రోడ్, కూకట్?పల్లి, ఆరంఘర్ చౌరస్తా, గచ్చిబౌలి, హైటెక్ సిటీ, లింగంపల్లి, ఎల్బీ నగర్, దిల్ సుఖ్ నగర్ ,హయత్ నగర్ లోని బస్టాండ్లలో ప్రయాణికులు కిక్కిరిసిపోయారు.ఇక సెలవులు ప్రకటించిన నాలుగు రోజుల తర్వాత కూడా నేషనల్ హైవేలపై రద్దీ తగ్గలేదు. కేతేపల్లి మండలం కొర్లపహాడ్ టోల్ ప్లాజా దగ్గర నాలుగోరోజు కూడా వాహనాల రద్దీ ఉండటంతో భారీగా ట్రాఫిక్ జామ్ అయ్యింది.ఇప్పటికే దాదాపు 30 లక్షల మందికి పైగా ప్రయాణికులు సిటీని వదిలి ఊళ్లకు వెళ్లారని సమాచారం. టోల్ గేట్ల దగ్గర ట్రాఫిక్ జామ్ ఏర్పడకుండా నివారణ చర్యలు చేపట్టారు పోలీసులు. ప్రతి 3 సెకండ్లకు ఒక్కొక్క వాహనం కదిలేలా ఏర్పాట్లు చేపట్టారు టోల్ సిబ్బంది. టిజిఎస్ఆర్టీసీ ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినా జనం భారీగా తరలివస్తుండటంతో ఆదివారం బస్సుల కోసం ప్రయాణికులు ఎదురుచూడాల్సి వచ్చింది.

ఇదే అదనుగా ప్రైవేటు వెహికల్స్ భారీగా చార్జీలు పెంచి అందినకాడికి దోచుకుంటున్నారు. ప్రయాణికులు భారీగా తరలిరావడంతో ఆయా రూట్లలో ట్రాఫిక్ స్తంభించింది. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అర్టీసీ ఏర్పాట్లు చేసిందని అధికారులు తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా వెళ్లే ప్రయాణికుల కోసం బస్సుల సంఖ్య పెంచినట్లు తెలిపారు అధికారులు.

# మేడారం జాతరకు 3,495 ప్రత్యేక బస్సులు



**హైదరాబాద్:,మనసాక్షి:** ఈ నెల 28 నుంచి 31 వరకు మేడారంలో సమ్మక్క- సారలమ్మ జాతర జరగనుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ఆర్టీసీ ఏర్పాట్లు చేస్తోంది. ఈసారి 3,495 ప్రత్యేక బస్సులను నడపాలని నిర్ణయించింది. అవసరమైతే మరిన్ని బస్సులు నడిపే విధంగా కార్యాచరణ చేపట్టింది. వీటిల్లో సాధారణ ఛార్జీకి 50 శాతం అదనపు మొత్తాన్ని జోడించి వసూలు చేయాలని నిర్ణయించింది. ప్రత్యేక పండుగలు, జాతరలు, ఇతర ఉత్సవాల సమయంలో నడిపే ప్రత్యేక బస్సుల్లో 50 శాతం వరకు ఛార్జీలు పెంచుకునేందుకు ఆర్టీసీకి అనుమతి ఉంది.గత జాతర సమయంలో ఆర్టీసీ 3,491 ప్రత్యేక బస్సులు నడిపితే అవి కీలక సమయాల్లో సరిపోలేదు. దీంతో భక్తులు అసౌకర్యానికి గురయ్యారు. గత పొరపాట్లను గుర్తించిన సంస్థ ఈసారి అవి పునరావృతం కాకుండా చర్యలు చేపడుతోంది. ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఆదిలాబాద్ జిల్లాలతో పాటు.. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రత్యేక బస్సులు నడపనుంది. ఈ బస్సుల్లో కూడా మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం ఉంటుందని ఆర్టీసీ వెల్లడించింది. ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందుబాటులో ఉంటుందని తెలిపింది.




# గాంధీ పేరుతో కాంగ్రెస్ నీచ రాజకీయం

**పథకాలతో సహా అన్నిటికి ఇంది, రాజీవ్ పేర్లేనా**

**వాల్మీకి-అంబేడ్కర్ పేరున్న పథకం పేరు ఎందుకు మార్చారు**

**కాంగ్రెస్ రాజకీయాలపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి**

**కరీంనగర్ మున్సిపాలిటీలో బిజెపి జెండా ఎగరేస్తాం**

**కేంద్రమంత్రి బండి సంజయ్ వ్యాఖ్యలు**

వారసత్వ రాజకీయాలను గాంధీ వ్యతిరేకించారని గుర్తుచేశారు. అలాగే ఆయన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలపై స్పందించారు. రాముడి బాటలో నడుస్తామని, రాముడి ఆలయాలను నిర్మిస్తామని తాము చెప్పినప్పుడు కాంగ్రెస్‌కు నొప్పి ఎందుకు వస్తోందని ప్రశ్నించారు.

# కుంభమేళాకు మించి సమ్మక్క-సారలమ్మ జాతర

హైదరాబాద్: ఈనెల 28వ తేదీ నుండి 31 వ తేదీ వరకు జరిగే మేడారం సమ్మక్క, సారలమ్మ జాతరకు ఈసారి గతంకన్నా రెట్టింపు సంఖ్యలో భక్తులు హాజరయ్యే అవకాశం ఉన్నందున ప్రభుత్వంలోని వివిధ శాఖలు సమన్వయంతో పనిచేసి భక్తులకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రులు అడ్లూరి లక్షణ్ కుమార్, దనసరి అనసూయలు అన్నారు. మేడారం జాతరపై డా. బీ.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో జరిగిన ఉన్నత స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రులు,అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు అరవింద్ కుమార్, సబ్యసాచి ఘోష్, అడిషనల్ డీజీలు విజయ్ కుమార్, స్వాతి లక్రా, వివిధ శాఖ కార్యదర్శులు, ములుగు జిల్లా కలెక్టర్ దివాకర తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్షణ్ కుమార్ మాట్లాడుతూ, గత 2024 మేడారం జాతరకు కోటిన్నర మంది హాజరుకాగా, ఈసారి 2026 లో జాతరకు దాదాపు గతంలో ఎన్నడూ లేనివిధంగా రూ. 150 కోట్ల నిధులను మంజూరు చేసి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నందున ఈసారి దాదాపు మూడు కోట్ల మంది భక్తులు హాజరవుతారని అంచనా వేస్తున్నామని వివరించారు. సమ్మక్క?సారలమ్మ జాతరను కుంభమేళాకు మించి అద్భుతంగా నిర్వహించి, రాష్ట్ర ప్రభుత్వానికి జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావాలని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు పిలుపునిచ్చారు. ఈ మహాజాతరను విజయవంతంగా నిర్వహించడం ప్రతి అధికారికి ఒక బాధ్యతగా తీసుకుని, ఏ చిన్న లోపం కూడా లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని ఆయన సూచించారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఈ జాతరకు రూ.150 కోట్లకుపైగా నిధులు కేటాయించి అత్యంత ప్రాధాన్యతనిస్తోందని తెలిపారు. ఈ నిధులతో మౌలిక వసతులు, భద్రత, రవాణా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు వంటి అన్ని విభాగాల్లో సమగ్ర ఏర్పాట్లు చేయనున్నట్లు చెప్పారు. ఏ ఒక్క భక్తుడికి కూడా ఇబ్బంది కలగకూడదన్నదే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేసిన మంత్రి, జాతరకు వచ్చే భక్తులు సులభంగా గమ్యానికి చేరుకునేలా అన్ని ప్రధాన




రహదారులు, అంతర్గత మార్గాల్లో స్పష్టమైన దిశా సూచిక బోర్డులు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులు ఎలాంటి అయోమయానికి గురికాకుండా ట్రాఫిక్ నియంత్రణ పటిష్టంగా ఉండాలని, ప్రత్యేక రూట్ మ్యాప్‌లతో పాటు అవసరమైన చోట వన్‌వే వ్యవస్థ అమలు చేయాలని సూచించారు. ఈ జాతరపై క్యాబినెట్ మొత్తం ప్రత్యేక దృష్టి సారించిందని, మంత్రులందరూ సమన్వయంతో పనిచేస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తున్నారని మంత్రి అడ్లూరి తెలిపారు. ఇలాంటి స్థాయి సమిష్టి పర్యవేక్షణ గతంలో ఎప్పుడూ జరగలేదని ఆయన పేర్కొన్నారు. తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, కర్ణాటక, ఛత్తీస్‌గఢ్ సహా పలు రాష్ట్రాల నుంచి లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున, అందుకు అనుగుణంగా వసతి, పార్కింగ్, రవాణా సౌకర్యాలను విస్తృతంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. పార్కింగ్ విషయంలో వీఐపీలు,సామాన్య భక్తులు అనే తేడా లేకుండా, అందరికీ సమాన సౌకర్యాలు కల్పించాలని స్పష్టం చేశారు.

రాష్ట్ర పంచాయితీ రాజ్, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, ఈసారి జాతర ఏర్పాట్లకు రూ. 150 కోట్లతో పాటు గ్దదెల పునరుద్ధరణ పనులకు రూ. 101 కోట్లు మొత్తం 251 కోట్లను రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేశారని వివరించారు. జాతరకు వచ్చే ప్రతీ భక్తులకు సాఫీగా దర్శనం లభించేలా ప్రాధాన్యత నిస్తున్నట్టు అన్నారు. ఇందుకు గాను ప్రతీ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు. రాష్ట్ర స్థాయిలో వివిధ శాఖ కార్యదర్శులు, హెచ్.ఓ.డీ లతో ప్రత్యేకంగా వాట్స్-అప్ గ్రూప్ ను ఏర్పాటు చేసి జాతర నిర్వహణపై ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సీతక్క సూచించారు. శానిటేషన్, తాగునీరు, రవాణా, భద్రతాలపై ప్రత్యేకంగా ద్రుష్టి సారించాలని, ప్రధానంగా టాయిలెట్ లను మరింత పెంచాలని కోరారు. జాతర సందర్భంగా గురు, శుక్ర వారాల్లోనే ప్రతి రోజు కనీసం 40 లక్షల మంది భక్తులు ఉంటారని, ఇందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేపట్టాలన్నారు. మేడారం జాతరకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2010 నుండి ప్రతీ సంవత్సరం వస్తున్నారని, వచ్చే వందేళ్లకు సరిపడా అభివృద్ధి కార్యక్రమాలకు మొట్టమొదటిసారిగా పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేశారని సీతక్క గుర్తు చేశారు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణ రావు మాట్లాడుతూ, జాతర నిర్వహణ ఏర్పాట్లపై రాష్ట్ర ముఖ్యమంత్రి నిరంతరం పర్యవేక్షిస్తున్నందున అన్ని శాఖల ఉన్నతాధికారులు జాతర పనులకు సకాలంలో పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సాధించాలని పేర్కొన్నారు. జాతర సందర్భంగా భక్తులకు చేసిన ఏర్పాట్లు, రవాణా, ఇతర సౌకర్యాలు, భక్తులు పాటించాల్సిన సూచనలపై విస్తృత స్థాయిలో సమాచారాన్ని అందించాలని తెలిపారు. మేడారానికి వచ్చే ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణకుగాను డ్రోన్ లను ఉపయోగించుకోవాలన్నారు. అదేవిధంగా, జాతర సమాచారాన్ని, నియమ నిబంధనలను తెలియచేసే ప్రత్యేక యాప్ ను/ క్యూ.ఆర్ కోడ్ రూపొందించి విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. పార్కింగ్ ఏరియాలలో కూడా ప్రత్యేకంగా వాటర్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. శానిటేషన్, పరిశుభ్రతపై ప్రత్యేక ద్రుష్టి సాధించాలన్నారు. ప్రస్తుతం మేడారంలో జరుగుతున్న జాతర ఏర్పాట్లు, పురోగతి తదితర విషయాలను తెలియచేసే నివేదికను ప్రతీ రోజూ తమకు సమర్పించాలని సంబంధిత శాఖల కార్యదర్శులను కోరారు. ఈ సందర్భంగా, మేడారం జాతరకు వివిధ శాఖలు చేస్తున్న ఏర్పాట్లు, చేపట్టిన పనులు, వాటి పురోగతి పై ములుగు జిల్లా కలెక్టర్ దివాకర పవర్ పాయింట్ ప్రసెంటేషన్ ద్వారా వివరించారు. ఈసారి జాతరకు దాదాపు మూడు కోట్ల మంది హాజరవుతారని అంచనా వేసినట్లు తెలిపారు. తదితర ప్రారంభానికి ముందే దాదాపు 30 శాతం భక్తులు సందర్శిస్తారని అన్నారు. జాతర సమయంలో 60 శాతం నుండి 65 శాతం వరకు, జాతర అనంతరం 5 శాతం భక్తులు మేడారం సందర్శిస్తారని వివరించారు. మేడారం జాతరపై ములుగు జిల్లా యంత్రాంగం రూపొందించిన ప్రత్యేక లోగో, యాప్, వీడియోలను మంత్రులు సీతక్క, లక్షణ్ కుమార్, సి.ఎస్ రామకృష్ణరావులు ఆవిష్కరించారు.

# సిఎం ఫోటోల మార్ఫింగ్ వ్యవహారం

హైదరాబాద్: హైదరాబాద్ సీసీఎస్‌తో పాటు నారాయణపేట జిల్లా మద్దూర్‌లో నమోదైన సంచలన కేసుల్లో తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రత్యేక దర్యాప్తు బృందంను ఏర్పాటు చేశారు. ఈ సిట్‌కు హైదరాబాద్ సీపీ సజ్జనార్ నాయకత్వం వహించనున్నారు. మొత్తం ఎనిమిది మంది సభ్యులతో ఈ ప్రత్యేక బృందాన్ని డీజీపీ ఏర్పాటు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలను అసభ్యకరంగా పోస్ట్ చేసిన వ్యవహారంలో తెలంగాణా పబ్లిక్ టీవీ వాట్సాప్ గ్రూప్‌నకు చెందిన కావలి వెంకటేశ్‌పై కేసు నమోదైంది. కాంగ్రెస్ నేత గూళ్ల నరసింహ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఈ నెల 11న మద్దూర్ పోలీసులు కేసు నమోదు చేశారు. తాజాగా ఓ మహిళా ఐఏఎస్ అధికారిని కించపరిచే విధంగా వార్తలు టెలికాస్ట్ చేసిన వ్యవహారంలో హైదరాబాద్ సీసీఎస్‌లో మరో కేసు నమోదైంది. ఈ కేసులో రెండు తెలుగు న్యూస్ ఛానల్స్, ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు నమోదు చేశారు. ఈ వ్యవహారంపై ఐఏఎస్ అధికారుల సంఘం కార్యదర్శి జయేశ్ రంజన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఈ రెండు కీలక కేసుల్లో దర్యాప్తు బాధ్యతను సిట్‌కు అప్పగించారు. నారాయణపేట జిల్లా మద్దూర్, హైదరాబాద్ సీసీఎస్‌లో నమోదైన కేసులపై విచారణకు తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటుచేసింది. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో 8 మందితో సిట్ ఏర్పాటు చేస్తూ డీజీపీ శివధర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కావలి వెంకటేశ్ అనే వ్యక్తి సీఎం ఫొటోలను అసభ్యకరంగా రూపొందించి వాట్సప్ గ్రూపులో పోస్ట్ చేశాడు. మహిళా ఐఏఎస్‌ను కించపరుస్తూ వార్తలను ప్రచారం చేయడంపై సీసీఎస్‌లో కేసు నమోదు చేశారు. ఐఏఎస్ అధికారుల సంఘం ఫిర్యాదు మేరకు రెండు తెలుగు న్యూస్ ఛానళ్లతో పాటు ఏడు యూట్యూబ్ ఛానళ్లపై కేసులు పెట్టారు. ఈ రెండు కేసుల వ్యవహారంపై సిట్ దర్యాప్తు చేయనుంది. సిట్‌లో సభ్యులుగా నార్త్ రేంజ్ జాయింట్ సీపీ శ్వేత, చేవెళ్ల డీసీపీ యోగేశ్ గౌతమ్, హైదరాబాద్ అడ్మిన్ డీసీపీ వెంకటలక్ష్మి, సైబర్ క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, విజిలెన్స్ అదనపు ఎస్పీ ప్రతాప్, సీసీఎస్ ఏసీపీ గురు రాఘవేంద్ర, సైబర్‌సెల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌రెడ్డి, సైబర్‌సెల్ ఎస్సై హరీశ్ ఉన్నారు.

# వీధి కుక్కల బాధ్యత రాష్ట్రాలదే



న్యూఢిల్లీ: వీధి కుక్కల అంశంపై సుప్రీంకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ వ్యవహారంపై మంగళవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. కుక్కల బెడదను అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే ఆయా రాష్ట్రాలపై భారీ జరిమానాలు వేస్తామని హెచ్చరించింది. ప్రతి కుక్క కాటు కు పరిహారం చెల్లించాల్సిందేనని స్పష్టంచేసింది. వీధి కుక్కల బెడదను నివారించేందుకు రాష్ట్రాలు తగిన చర్యలు చేపట్టాలి. లేదంటే ప్రతి కుక్క కాటుకు, కుక్కల దాడిలో జరిగిన ప్రతి మరణానికి గానూ ఆయా రాష్ట్రాలపై మేం నిర్దేశించిన భారీ పరిహారాలను చెల్లించాలని న్యాయస్థానం స్పష్టం చేసింది.కుక్క కరిచిన ప్రభావం బాధిత వ్యక్తిపై జీవితకాలం ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా వీధి కుక్కలకు ఆహారం పెడుతున్న వారిపైనా కోర్టు అసహనం వ్యక్తం చేసింది. ఏదైనా సంస్థ ఆహారం పెడుతున్న కుక్కల దాడిలో ఓ చిన్నారి మరణిస్తే.. అప్పుడు ఎవరిని బాధ్యుల్ని చేయాలి? ఆ ప్రాణనష్టానికి సదరు సంస్థ బాధ్యత వహించదా అని ప్రశ్నించింది. ఇక, వీధికుక్కలకు ఆహారం పెట్టే వారి గురించి మాట్లాడుతూ.. మీకు శునకాలపై అంత ప్రేమ ఉంటే.. వాటిని మీ ఇంటికి తీసుకెళ్లి పెంచుకోండి. వీధి కుక్కల సమస్య భావోద్వేగభరిత అంశమని అంటున్నారు. మీ భావోద్వేగం కేవలం కుక్కల పైన మాత్రమేనా? మేం మనుషుల గురించి కూడా సమానంగా ఆందోళన చెందుతున్నాం. కుక్కలు వీధుల్లో తిరుగుతూ ప్రజలను భయపెట్టే పరిస్థితిని మేం ఆమోదించబోం అని ధర్మాసనం వెల్లడించింది. దేశవ్యాప్తంగా వీధి కుక్కల
దాడుల ఘటనలు పెరుగుతున్న నేపథ్యంలో గతేడాది నవంబరులో సుప్రీంకోర్టు కీలక ఉత్తర్వులు జారీ చేసిన సంగతి తెలిసిందే. విద్యాసంస్థలు, బస్టాండ్లు, రైల్వేస్టేషన్లు, క్రీడా సముదాయాలు, ఇతర బహిరంగ ప్రదేశాల సమీపంలోని వాటిని షెల్టర్లకు తరలించాలని ఆదేశించింది. ఈ అంశంపై సుప్రీంకోర్టులో విచారణ కొనసాగుతోంది.

# కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశం లేదు

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కాంగ్రెస్ పార్టీలో చేరబోతున్నారంటూ కొద్దిరోజులుగా వస్తున్న వార్తలపై పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ తోసిపుచ్చుతూ.. అలాంటిదేమీ లేదని అన్నారు. మంగళవారం నాడు మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. కవితను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకునే అవకాశమే లేదని స్పష్టం చేశారు. తెలంగాణాలో బీఆర్ఎస్ పార్టీకి గతం తప్ప.. భవిష్యత్తు లేదంటూ వ్యాఖ్యానించారు. కేసీఆర్ కుటుంబ అవినీతి గురించి కవిత నిజాలు చెప్తున్నారన్నారు. తాము చేసిన ఆరోపణలపై కవిత సమాధానం రూపంలో రుజువైందని చెప్పారు. కవిత మాటలతో కేసీఆర్ అవినీతి నిజమని ప్రజలు అర్థం చేసుకుంటున్నారని ఆయన చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణా ప్రయోజనాలే ముఖ్యమని.. ఒక్క నీటిబొట్టును కూడా వదలమని తేల్చిచెప్పారు. అజారుద్దీన్, కోదండరామ్ ఎమ్మెల్సీల విషయంలో మంచి స్పందన వస్తోందని నమ్ముతున్నట్లు తెలిపారు. ఏప్రిల్‌లో కార్పొరేషన్ ఛైర్మన్లను భర్తీ చేస్తామని ప్రకటించారు. పదవులు తక్కువ అయ్యాయని... ఆశావహులు ఎక్కువ అయ్యారని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల కోసం పార్టీ తరఫున ఒక కమిటీ వేస్తామని.. సర్వేల ఆధారంగా టికెట్ల ఇస్తామని చెప్పారు. గెలిచే అభ్యర్థులకే టికెట్ ఇస్తామని మహేశ్ కుమార్ పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పొత్తుపై పీసీసీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. బీజేపీని తెలంగాణాలో నమ్మే పరిస్థితి లేదన్నారు మహేశ్ కుమార్. మత రాజకీయాలు రాష్ట్రంలో నడవవని అన్నారు. రాముడికి, బీజేపీకి సంబంధమేంటి అని ఆయన ప్రశ్నించారు. తాము హిందూ ఆచారాలను పాటిస్తామని.. కానీ హిందూ సెంటిమెంట్‌తో ఓట్లు అడగమని తెలిపారు. తనకు, సీఎం రేవంత్ మధ్య మంచి సాన్నిహిత్యం ఉందన్నారు పీసీసీ చీఫ్. మంత్రులకు, సీఎంకు మధ్య ఎలాంటి గ్యాప్ లేదని మహేశ్ తేల్చిచెప్పారు. ఇతర మంత్రుల శాఖల్లో ముఖ్యమంత్రి తలదూర్చరన్నారు. మంత్రులకు పూర్తి స్వేచ్ఛ ఇస్తున్నారని వెల్లడించారు. డీ సెంట్రలైజేషన్ కోసమే మేడారంలో క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేస్తున్నారని పీసీసీ చీఫ్ తెలిపారు. కేసీఆర్.. కుమారుడికి ఒక జిల్లా, కూతురికి ఒక జిల్లా, అల్లుడికి ఒక జిల్లా ఇచ్చారని పీసీసీ చీఫ్ ఆరోపణలు గుప్పించారు. కేసీఆర్ అశాస్త్రీయంగా జిల్లాలను విభజించారని మండిపడ్డారు. శాస్త్రీయంగా జిల్లాల పునర్విభజన చేయాలని కమిటీ వేస్తున్నామని తెలిపారు. సికింద్రాబాద్‌ను ఎవరు ముట్టుకున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ గాబరాపడుతున్నారని ప్రశ్నించారు. వ్యక్తిగత జీవితాలతో ఆడుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. మహిళా అధికారులపై ఆధారాలు లేకుండా వార్తలు రాస్తే ఎంత ఇబ్బంది పడతారో అర్థం చేసుకోవాలన్నారు. సోషల్ మీడియాను కట్టడి చేయాలన్నారు. పదేళ్లలో వచ్చిన ఉద్యోగాలు ఎన్ని.. రెండేళ్లలో ఇచ్చిన ఉద్యోగాలు ఎన్నో నిరుద్యోగులు అర్థం చేసుకోవాలని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# మళ్లీ మొదలైన రాజధాని రగడ

అమరావతి: ఇటీవల మాజీ సిఎం, వైకాపా అధినేత జగన్ వ్యాఖ్యలతో మరోమారు రాజధాని రగడ రాజుకుంది. అమరావతిని రివర్ బేసిన్‌లో నిర్మిస్తున్నారని జగన్‌తో పాటు, ఆయన అనుచరగణం చేస్తున్న విమర్శలను అధికార పార్టీ నేతలు గట్టిగా తిప్పికొడుతున్నారు. నదీ పరీవాహక ప్రాంతంలో రాజధానిని నిర్మించడం ఏమిటని జగన్ ప్రశ్నిస్తున్నారు. నదులకు, నాగరికతకు మధ్య విడదీయరాని బంధం అనాదిగా ఉందన్న విషయం జగన్‌కు తెలియదని సిఎం చంద్రబాబు ఎదురుదాడికి దిగారు. నదులు ఉన్న చోటే నాగరికత వెల్లివిరిసింది. ప్రపంచంలో అనేక మహా నగరాలు నదీ తీరాలలోనే నిర్మితమయ్యాయి. అనేక నగరాల మధ్య నుంచి నదులు ప్రవహిస్తున్నాయి. అమెరికా ఆర్థిక రాజధానిగా పేరొందిన న్యూయార్క్ నగరం హడ్సన్ నదీ తీరం వెంబడి నిర్మితం కాలేదా? సీన్ నదీ తీరం వెంట ఫ్రాన్స్ రాజధాని ప్యారిస్, ఇంగ్లండ్ రాజధాని లండన్ నగరం థేమ్స్ నదీ తీరం వెంట, ఇటలీ రాజధాని రోమ్ నగరం టైబర్ నది వెంట, నైలు నదీ తీరంలో ఈజిప్ట రాజధాని కైరో, చైనాలోని షాంఘై నగరం యాంగ్జి నదీ తీరం వెంట నిర్మితమైనవే కదా అని ఘాటుగా సమాధానం ఇచ్చారు. ఇదే సందర్భంలో సింధూనాగరికత గురించి జగన్ తెలుసుకోవాలన్నారు. తరచుగా లండన్ వెళ్లే జగన్ రెడ్డి అక్కడ థేమ్స్ నదిని చూసే ఉంటారు కదా అని టిడిపి శ్రేణులు విమర్శలకు దిగారు. అంతెందుకు గోల్కొండ నవాబులు హైదరాబాద్ నగరాన్ని మూసీ నది ఒడ్డునే నిర్మించారు కదా అన్నారు. అయితే 2019కి ముందు జగన్ మాట్లాడిన మాటలకు ఇపపుడు మాట్లాడే మాటలకు పొంతన లేకుండా ఉంది. సిఎం ఎక్కడ ఉంటే అదే రాజధాని అంటున్నారు. తాగునీటి అవసరాలు తీరడానికి రాజధాని నదీ తీరంలో నిర్మించాలని గతంలో చెప్పిన విషయాన్ని విస్మరించారు. రాష్ట్రానికి మధ్యలో రాజధాని ఉండాలని, కనీసం 30 వేల ఎకరాల భూమి ఉండాలని, అమరావతిని రాజధానిగా ప్రకటించినందున తాను కూడా తాడేపల్లిలో ఇల్లు నిర్మించుకున్నానని చెప్పారు. 2019లో అధికారంలోకి రాగానే రాజధానిని ఒక కులం వారి కోసమే కడుతున్నారని నిందలు వేసారు. అమరావతిని శ్మశానంతో, ఎడారితోనూ పోల్చారు. భూములు ఇచ్చిన రైతులను అనేక విధాలుగా వేధించి అవమానాలకు గురిచేశారు. ఇప్పుడు రివర్ బేసిన్ అనే కొత్త రాగం అందుకున్నారు. తాను అమరావతిని రాజధానిగా వ్యతిరేకిస్తున్నానని స్పష్టంగా చెప్పారు. అమరావతి నిర్మాణాన్ని ఏదో ఒక విధంగా అడ్డుకోవాలన్నదే జగన్ నిర్ణయంగా ఉందని తెలుస్తోంది. అందుకే రాష్ట్ర శాశ్వత రాజధానిగా అమరావతిని ప్రకటించకుండా అడ్డుకొనే ప్రయత్నాలకు తెరలేపారు. అందులో భాగంగానే రివర్ బేసిన్ అనే వాదాన్ని తెరమీదకు తెచ్చారు.
ఉమ్మడి ఎపి విభజన జరిగిన పదకొండున్నర సంవత్సరాల తర్వాత రాజధాని నిర్మాణం చర్చనీయాంశంగా మార్చాలని చూస్తున్నారు. తన ఐదేళ్ల పాలనలో జగన్ రాజధాని లేకుండా చేశారు. అమరావతి విషయంలో సజ్జల రామకృష్ణా రెడ్డి జగన్ వ్యాఖ్యలను సానుకూలంగా మార్చే యత్నం చేశారు. గత ఎన్నికల్లో పదకొండు సీట్లకే పరిమితమైనప్పటికీ రాజధాని విషయంలో ఆయన వైఖరి మారలేదని ఇప్పుడు స్పష్టమైంది. రాజధాని అవసరమే లేదని చెబుతున్న జగన్ ,ముఖ్యమంత్రి చంద్రబాబుకు బుద్ధీ జ్ఞానం లేవని ఆరోపించారు. అయితే అమరావతిని అద్భుతమైన నగరంగా నిర్మించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు కలలు కంటున్నారు. దక్షిణాదికే తలమానికంగా రాజధాని నిర్మాణం కావాలని చంద్రబాబు ఉబలాట పడుతున్నారు. విమర్శలు ఎలా ఉన్నా ఇక ఉన్నది మూడేళ్ల కాలమే. ఈ లోగా రాజధాని నిర్మాణం పూర్తి చేసి తన సత్తా ఏమిటో చాటాలి. వీలైనంత త్వరగా రాజధానిలో పౌర సౌకర్యాలు కల్పించడంతో పాటు నిర్మాణాలను పూర్తి చేయాలి. అమరావతిని ఆవాసయోగ్యంగా మార్చగలిగితే ఎవరు అధికారంలో ఉన్నా అభివృద్ధి దానంతటదే జరుగుతుంది. ప్రభుత్వ భవనాల నిర్మాణం పూర్తి చేయడం ఎంత ముఖ్యమో ఇళ్ల నిర్మాణం జరగడం కూడా అంతే ముఖ్యం. రాజధాని అంటే కార్యాలయాలు మాత్రమే కాదు, ప్రజలతో కళకళలాడాలి. ఇందుకోసం ఇళ్ల నిర్మాణాలను ప్రోత్సహించాలి. ఆవాస ప్రాంతాలలో పౌర సౌకర్యాల కల్పనకు ప్రాముఖ్యతను ఇవ్వాలి. ఉపాధి అవకాశాలను మెరుగుపరచాలి. అప్పుడే జనసాంద్రత పెరుగుతుంది.

# ఆగని బంగారం పరుగులు

## రోజురోజుకూ గరిష్ఠ ధరలు నమోదు



న్యూఢిల్లీ:వరుసగా పెరుగుతూ వస్తున్న బంగారం, వెండి ధరలు మంగళవారం కూడా భారీ పెరుగుదల నమోదు చేశాయి. భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపుతుండడంతో బంగారం, వెండిపై మదుపర్లు దృష్టి సారిస్తున్నారు. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి క్షీణిస్తుండడం కూడా బంగారం, వెండి ధరల డిమాండ్‌కు కారణంగా కనిపిస్తోంది.
ఈ నేపథ్యంలో మంగళవారం ఉదయం 6:30 గంటల సమయంలో హైదరాబాద్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర 1,42,160కి చేరింది. ఇక, 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 1,30,310కి చేరింది. ఇక, దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల పసిడి రేటు రూ. 1,42,310కి చేరుకోగా, 22 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ ధర రూ. 1,30,460కి చేరుకుంది. మరోవైపు వెండి కూడా భారీగా పెరిగింది. ఈ నేపథ్యంలో దేశంలోని పలు ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలు అమాంతంగా పెరిగాయి.

# ప్రారంభానికి సిద్ధంగా ప్రధాని కార్యాలయం

న్యూఢిల్లీ: ఢిల్లీలో ప్రతిష్టాత్మక సెంట్రల్ విస్టా ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన ప్రధానమంత్రి కొత్త కార్యాలయం ప్రారంభానికి సిద్ధమైంది. రైసినా హిల్ సమీపంలో అత్యాధునిక సౌకర్యాలతో రూపుదిద్దుకున్న ఈ భవన సముదాయంలోకి ప్రధాని నరేంద్ర మోదీ ఈ నెలలోనే మారే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. నిర్మాణ దశలో 'ఎగ్జిక్యూటివ్ ఎన్‌క్లేవ్' గా పిలిచిన ఈ సముదాయానికి కేంద్ర ప్రభుత్వం 'సేవా తీర్థ్' అని నామకరణం చేసింది. ఈ ప్రాంగణంలో మొత్తం మూడు మెయిన్ బిల్డింగులు ఉన్నాయి. ఒకదాంట్లో ప్రధానమంత్రి కార్యాలయం(పీఎంవో) ఉంటుంది. రెండో భవనం నుంచి కేబినెట్ సెక్రటేరియెట్ విధులు సాగుతాయి. మూడో భవనంలో జాతీయ భద్రతా మండలి సెక్రటేరియట్(ఎన్ఎస్‌సీఎస్)తో పాటు జాతీయ భద్రతా సలహాదారు (ఎన్ఎస్ఏ) అజిత్ దోవల్ కార్యాలయం ఉంటుంది. కొత్త కార్యాలయంలో విదేశీ ప్రముఖులు, అతిథులతో సమావేశమయ్యేందుకు వీలుగా హై-ఎండ్ రూమ్‌లను రూపొందించారు. ఇవి అత్యాధునిక సాంకేతికతను కలిగి ఉండటమే కాకుండా.. భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా ఉన్నాయి. ముఖ్యంగా కేబినెట్ సమావేశాల కోసం ఒక హాలును సిద్ధం చేశారు. అధికారుల మధ్య సమన్వయం పెంచేందుకు 'ఓపెన్ ఫ్లోర్' మోడల్‌ను ఇక్కడ అమలుచేస్తున్నారు. కాగా.. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి ఇప్పటివరకు ప్రధానమంత్రి కార్యాలయం సౌత్ బ్లాక్ నుంచే పనిచేస్తున్నది. తాజా మార్పుతో దశాబ్దాల చరిత్రకు తెరపడనుంది. నార్త్ బ్లాక్, సౌత్ బ్లాక్‌లలో ఉన్న హోం, ఫైనాన్స్, విదేశీ వ్యవహారాలు, రక్షణ శాఖలు ఇప్పటికే కొత్తగా నిర్మించిన 'కర్తవ్య భవన్' కు తరలివెళ్లాయి. ఖాళీ అయిన ఈ పురాతన కట్టడాలను భారీ మ్యూజియంగా మార్చనున్నారు. సేవా తీర్థ్ సమీపంలోనే ప్రధాని కొత్త నివాసం కూడా నిర్మాణం అవుతున్నది. ప్రస్తుతం 7 లోక్ కల్యాణ్ మార్గ్‌లో ఉన్న ప్రధాని నివాసాన్ని కూడా అక్కడికే మార్చనున్నారు.

# గాంధీపేరుతో కాంగ్రెస్ నీచ రాజకీయం

కరీంనగర్: ఉపాధి హామీ పథకం పేరు మార్చడంపై కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాన్ని నీచ రాజకీయంగా కేంద్రమంత్రి బండి సంజయ్ అభివర్ణించారు. వాల్మీకీ-అంబేద్కర్ ఆవాస్ యోజన (వాంబే) పేరుతో వాజ్‌పేయి తీసుకొచ్చిన ఇండ్ల పథకాన్ని కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. వాల్మీకీ, అంబేద్కర్ పేర్లు తొలగించి ఇందిరా ఆవాస్ యోజనగా ఎందుకు మార్చారని, ఇది ఆ మహానుభావులను అవమానించడం కాదా అని విమర్శించారు. అలాగే గతంలో ఎన్టీఆర్ టెర్మినల్‌గా ఉన్న హైదరాబాద్ విమానాశ్రయ టెర్మినల్ పేరును తీసేసి రాజీవ్ గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా ఎందుకు మార్చారని బండి సంజయ్ ప్రశ్నించారు. కాంగ్రెస్ నేతలపై తీవ్ర విమర్శలు గుప్పించిన ఆయన.. గాంధీ పేరును వాడుకున్నారే తప్ప మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని కాంగ్రెస్ నేతలు పాతరేసి ఆయన ఆత్మను క్షోభకు గురిచేశారని ఆరోపించారు. వారసత్వ రాజకీయాలను గాంధీ వ్యతిరేకించారని గుర్తుచేశారు. అలాగే ఆయన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్ వ్యాఖ్యలపై స్పందించారు. రాముడి బాటలో నడుస్తామని, రాముడి ఆలయాలను నిర్మిస్తామని తాము చెప్పినప్పుడు కాంగ్రెస్‌కు నొప్పి ఎందుకు వస్తోందని ప్రశ్నించారు. దేశంలో అనేక పథకాలు కేంద్ర,రాష్ట్ర భాగస్వామ్యంతోనే నడుస్తున్నాయని, ఈ పథకానికి రాష్ట్ర భాగస్వామ్యం కల్పిస్తే తప్పేముందని నిలదీశారు. ఉపాధి కూలీల వేతనాలను కూడా సకాలంలో ఇవ్వలేని కాంగ్రెస్ నేతలు మాట్లాడటం విడ్డూరమని విమర్శించారు.కరీంనగర్ ప్రజలకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించిందని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. కరీంనగర్‌లో జరిగిన కార్యక్రమానికి హాజరైన ఆయన మాట్లాడుతూ.. అర్బన్ ఇన్‌ఫ్రాస్టక్చర్ డెవలప్‌మెంట్ ఫండ్ కింద కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌కు మొత్తం రూ.50 కోట్లు విడుదల చేసినట్లు ఆయన వెల్లడించారు. ఇందులో కేంద్ర వాటా రూ.40 కోట్లు ఉన్నట్లు పేర్కొన్నారు.

# గ్రామాల్లో మొదలైన సంక్రాంతి సందడి



విజయవాడ:సంక్రాంతి అంటేనే సంబరాల పండుగ. ఇంటింటా పిండివంటల సువాసనలు, ముంగిట ముగ్గులు, ఆకాశంలో రంగురంగుల గాలిపటాలు, వీధుల్లో హరిదాసుల గానాలు.. ఈ అన్నింటితో గ్రామాలు కళకళలాడిపోతుంటాయి. సంక్రాంతి సందడితో ఇప్పుడు ఎపిలోని గ్రామాలు సందడిగా మారాయి. అప్పుడే గ్రామాల్లో కొత్త శోభ కనిపిస్తోంది. ముగ్గులు, గొబ్బెమ్మలు ఆకర్షణీయంగా దర్శనమిస్తున్నాయి. పట్టణాల నుంచి వచ్చిన వారితో గ్రామాల్లో పలకరింపులు, ముచ్చట్లు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా కోస్తా జిల్లాల్లో సంక్రాంతి సందడి ఊపందుకుంది. బసవన్న విన్యాసాలు, కర్రసాము, కత్తిసాము, డప్పు కళాకారులు హోరెత్తించే ప్రదర్శనలు, కోలాటం, పులివేషాలు.. ఇలా ప్రతి మూలా ఓ సంబరం కనిపిస్తుంటుంది. అన్నింటికీ మించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచేది కోడి పందేలు. గ్రామీణ సంస్కృతిలో కోడి పందేలు, ఎడ్ల పందేలు కేవలం ఆటలు మాత్రమే కావు. అవి ఓ ఉత్సవం, ఓ వేడుకలా సాగుతాయి. ఈవీటి కోసం అప్పుడే బరులు సిద్ధం చేసుకున్నారు. భోగి నుంచి కనుమ వరకూ పల్లెల్లో జరిగే ఈ పందేలను చూడటానికి చుట్టుపక్కల గ్రామాల నుంచే కాదు.. ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచీ జనం పెద్ద సంఖ్యలో తరలివస్తున్నారు. ముఖ్యంగా ఉభయ గోదావరి జిల్లాల్లో జరిగే కోడి పందేలు దేశవ్యాప్తంగా మాత్రమే కాకుండా.. విదేశాల్లో ఉన్న తెలుగువారిలోనూ ప్రత్యేక గుర్తింపు పొందాయి. అక్కడి పందేల హడావిడి, ఏర్పాట్లు, గెలుపు ఓటముల ఉత్కంఠ ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తాయి. కొందరికి ఇది సంప్రదాయం, మరికొందరికి వినోదం, ఇంకొందరికి గెలుపు ఓటముల ఉత్కంఠ. ఈ పందేలతో గ్రామీణ ప్రాంతాల్లో ప్రత్యేక ఉత్సాహం కనిపిస్తుంది. అయితే.. ఇటీవలి కాలంలో కోడి పందేల్లో మనుషులు గాయపడటం, ప్రాణాలు కోల్పోవడం వంటి ఘటనలు పెరుగుతున్నాయి. కోడి కత్తులు ప్రేక్షకులకు తగలడం, గొడవలు జరగడం.. దీనివల్ల దాడులకు దిగడం వంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. దీంతో ఈ సంప్రదాయం ఇప్పుడు భద్రతా కోణంలో పెద్ద చర్చకు దారితీస్తోంది. కాబట్టి ఈ కోడి పందేల విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవడం మంచిదని సూచిస్తున్నారు.

# 55 ఏళ్లకు రోడ్డు పనులకు మోక్షం

## పనులు పూర్తి కావడంతో గ్రామస్థుల హర్షం

పార్వతీపురం: బలిజిపేట మండల కేంద్రంలోని కొత్తగళావల్లి గ్రామంలో 55 ఏళ్ల తర్వాత రోడ్డు నిర్మాణ పనులకు ఎట్టకేలకు మోక్షం లభించింది. ఆ గ్రామస్థుల దశాబ్దాల నాటి కల ఎట్టకేలకు నెరవేరింది. తారురోడ్డు నిర్మాణ పనులు మంగళవారం పూర్తి కావడంతో గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. కొత్తగళావల్లి ప్రజలు దాదాపు 55 ఏళ్ల నుంచి రోడ్డు కావాలని అధికారులకు విన్నవించుకున్నారు. ఇప్పటివరకు ఎవరూ రోడ్డు నిర్మాణానికి ముందుకు రాలేదు. ఈ విషయాన్ని తెదేపా నేత, స్థానిక ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన ఏడాది క్రితం రెండు కిలోమీటర్ల మేర తారురోడ్డు, కల్వర్టు నిర్మాణానికి రూ.2 కోట్లు నిధులను మంజూరు చేయించారు. దీంతో ఈ పనులు నేటితో పూర్తవడంతో గ్రామస్థులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే విజయచంద్ర మంగళవారం వెంగాపురంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన 'ఐ లవ్ వెంగాపురం' కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బలిజిపేట మండలంలోని అనుసంధాన రోడ్లతో పాటు గ్రామీణ రహదారులన్నింటినీ అభివృద్ధి చేస్తానన్నారు.

# పదిలో శత-శాతం ఫలితాలు సాధించాలి

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట టౌన్, జనవరి 13, మన సాక్షి:

పదో తరగతి పరీక్షల్లో జిల్లా వందకు వంద శాతం ఫలితాలు సాధించి మొదటి స్థానం లో నిలువాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మంగళవారం పిఆర్టియుటిఎస్ నారాయణపేట జిల్లా శాఖ అధ్యక్షుడు వై.జనార్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో సంఘం నాయకులు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ను వారి కార్యాలయంలో కలిసి నూతన సంవత్సర, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలిపారు.అలాగే పి ఆర్ టి యు టి ఎస్ 2026 డైరీ, క్యాలెండర్లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ఆర్ టి యు టి ఎస్ కార్యవర్గంతో మాట్లాడుతూ అన్ని పాఠశాలల్లో పదవ తరగతి పాఠ్యాంశాలు పూర్తి అయినవ విద్యార్థులు ఏ విధంగా చదువుతున్నారని కులం కుశంగా చర్చించారు.

అదేవిధంగా గత విద్యా సంవ త్సరం 95 శాతం పైగా ఫలితాలు సాధించామని ఈ సంవత్సరము వంద శాతం సాధించేలా కృషి చేయాలని సంఘ పక్షాన ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్షుడు త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికలలో ఆరో ఓ,ఏ ఆర్ ఓ విధుల నుండి ఇంటర్మీడి యట్ ,పదవ తరగతి బోధి స్తున్న ఉపాధ్యాయులను మినయించాలని ఇదివరకే కోరడం జరిగిందని గుర్తు చేశారు.జిల్లా కలెక్టర్ స్పంది స్తూ తప్పకుండా చేద్దామన్నారు. అదేవిధంగా పాఠశా లల్లో మధ్యాహ్న భోజనం అమలు మంచిగా జరిగేలా చూడాలని అన్నారు.అదేవిధంగా ఇటీవల జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికలలో పాల్గొన్న టిఓటిలకు రెమ్యూనరేషన్ ఇప్పటికి చెల్లించలేదని కలెక్టర్ దృష్టికి తీసుకురాగా వెంటనే ఫైల్ పెట్టాలని డిపిఓకు సిబ్బంది ద్వారా తెలియజేశారు. అందుకు జిల్లా శాఖ కలెక్టర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నారాయణ పేట మండల అధ్యక్షుడు ఎం. రఘువీర్ జిల్లా సైన్స్ అధికారి భాను ప్రకాష్, రాష్ట్ర అసోసి యేట్ అధ్యక్షుడు ప్రకాష్, శ్రీనివాస్, ఇశ్రాత్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# చండిలో వాలీబాల్ క్రికెట్ పోటీలు ప్రారంభం

శివంపేట,జనవరి 13,మన సాక్షి:



శివంపేట మండలంలోని చండి గ్రామంలో గ్రామ సర్పంచ్ గైనభేటి ప్రవీణ్ కు గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వాలీబాల్ కబడ్డీ క్రికెట్ పోటీలను శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సౌజన్య. బిఆర్ఎస్ పార్టీ నాయకులు ముత్యంరెడ్డి నాయకులు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# వినియోదారులకు మాఫీ పత్రాలు అందజేత



శివంపేట,జనవరి 13,మన సాక్షి:

శివంపేట మండలంలోని శభాష్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ ప్రభుత్వము 200 యూనిట్ల వరకు లోపల విద్యుత్ మాఫీ పత్రాలను లబ్ధిదారులకు గ్రామ సర్పంచ్ అయ్యగారు యాదగిరి ఆధ్వర్యంలో అందజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్ల వరకు విద్యుత్ మాఫీ చేసినందుకు సందర్భంగా ఆ ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం పంపిన విద్యుత్ మాఫీ పత్రాలను లబ్ధిదారులకు ఆయన అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యుత్ ఏ ఈ. నరేందర్ విద్యుత్ సిబ్బంది పంచాయతీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# విద్యుత్ వినియోగదారులకు మాఫీ పత్రాలు పంపిణీ



శివంపేట,జనవరి 13,మన సాక్షి:

శివంపేట మండలంలోని బిఖ్యాతాండ పంచాయతీలో ఉన్న గిరిజనుల వాడుతున్న 200 యూనిట్ల లోపల వాడుకున్న విద్యుత్ మాఫీ పత్రాలను తాండ సర్పంచ్ నేనావత్ విజయ్ నాయక్ పంపిణీ చేశారు.ప్రభుత్వం లబ్ధిదారులకు గృహజ్యోతి విద్యుత్ పత్రాలను ఆయన అందజేశారు 200 యూనిట్ల లోపల విద్యుత్ వాడుకున్న లబ్ధిదారులకు మాఫీ పత్రాలను సర్పంచ్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవరాజు పంచాయతీ సభ్యులు ఎం శ్రీనివాస్ కోలా రాధా మండల గిరిజన సంఘం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుపతి రాథోడ్. లబ్ధిదారులు గిరిజన మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైస్ మిల్లు పై విజిలెన్స్ దాడులు

## 24 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

శివంపేట,జనవరి 13,మన సాక్షి:



రేషన్ షాపుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పేదలకు అవి కాస్త పక్కదారి పడుతున్నాయి విజిలెన్స్ అధికారులు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్న సంఘటన శివంపేట మండలంలోని కొంతనపల్లి గ్రామంలో జరిగింది అదే గ్రామంలో ఉన్న శ్రీ ఆంజనేయ రైస్ మిల్లులో విజిలెన్స్ ఆకస్మికంగా దాడులు చేసి 24 కింతల రేషన్ బియ్యాన్ని ఒక బొలెరో వాహనంలో స్వాధీనం చేసుకుని సీజ్ చేసినట్లు విజిలెన్స్ డిఎస్పి వెంకటేశ్వరరావు సిఐ పాండరి. ఇన్స్పెక్టర్ నరసింహులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి శివంపేట పోలీసులు లకు అప్పగించినట్లు వారు చెప్పారు. వారు తెలిపిన టీఎస్. 08 టి. 66 37. నెంబర్ గల బొలెరో వాహనంలో అక్రమంగా రేషన్ బియ్యాన్ని తరలిస్తుండగా పట్టుకున్నామని చెప్పారు సివిల్ సప్లై అధికారులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శివంపేట ఎస్సై మధుకర్ రెడ్డి తెలిపారు.

# 18న సిపిఐ శతాబ్ది సభకు తరలిరండి

ఖమ్మం, జనవరి 13.మన సాక్షి:



ఖమ్మం,భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 18న జరిగే ముగింపు సభకు రైతులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండపర్తి గోవిందరావు రైతులను కోరారు. పార్టీ ఆవిర్భావం నుంచి రైతాంగ సమస్యలపై పోరాడిన ఏకైక పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని ఆయన తెలిపారు. శతాబ్ది ఉత్సవాల ప్రచార కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం ఖమ్మం నగరంలో భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. సిపిఐ కార్యాలయం వద్ద గోవిందరావు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ర్యాలీ బైపాస్ రోడ్డు, బస్టాప్, మయూరిసెంటర్, వైరా రోడ్డు, జెడ్పి సెంటర్, ఇల్లందు క్రాస్ రోడ్డు, ఎన్టీఆర్ విగ్రహం, బైపాస్ మీదుగా పార్టీ కార్యాలయంకు చేరుకుంది. ఈ సందర్భంగా జరిగిన సభలో గోవిందరావు మాట్లాడుతూ భారతదేశ వ్యవసాయ రంగం ఒక సంక్లిష్ట స్థితిని ఎదుర్కొంటుందని మోడీ ప్రభుత్వం వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్లకు తాకట్టు పెట్టేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తుందన్నారు. రైతుల పోరాట ఫలితంగా నల్ల చట్టాలకు వెనక్కి తగ్గినట్లే తగ్గి దొడ్డిదారిన ప్రవేశపెట్టే ప్రయత్నం చేస్తుందన్నారు. వ్యవసాయ రంగ పరిరక్షణకు, రైతాంగ శ్రేయస్సుకు పోరాడిన సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను ఖమ్మంలో జరుపుకుంటుందని ఈ -సందర్భంగా రైతుల ప్రత్యేక ప్రదర్శన ఉంటుందని ఆయన తెలిపారు. ఈ ప్రదర్శనలో రైతు వేషధారణలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొనాలని గోవిందరావు విజ్ఞప్తి చేశారు. రైతాంగ సమస్యల పరిష్కారం, వ్యవసాయ రంగ పరిరక్షణ కమ్యూనిస్టు పార్టీ పోరాటాలతోనే సాధ్యమవుతుందని -ఆయన తెలిపారు. ఈ బహిరంగ సభకు విదేశీ ప్రతినిధులు, సిపిఐ జాతీయ నాయకులతో పాటు ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి సైతం పాల్గొంటున్నారని ఆయన తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మిడికంటి వెంకటరెడ్డి, బానోత్ రాంకోటి, బాగం ప్రసాద్, ఏలూరి భాస్కరావు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..!

వేములపల్లి, జనవరి 13, మన సాక్షి:

నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలోని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు.ఈ మేరకు మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు.ప్రథమ బహుమతి రూ:10116, ద్వితీయ బహుమతి రూ:7116, తృతీయ బహుమతి రూ:5116, చతుర్ధ బహుమతి రూ:3116, పంచమ బహుమతి రూ:1116 రూపాయలతో బహుమతులు ఇవ్వనున్నట్లు చెప్పారు. అనంతరం మహిళా కోలాటం ప్రదర్శనలు జరగనున్నట్లు తెలిపారు.కావున గ్రామ మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సందరబోయిన చంద్రయ్య, ఉప సర్పంచ్ పల్లా గోవర్ధన్,మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తరి సైదులు, వార్డు సభ్యురాలు పసుల శైలజ, గ్రామ పెద్దలు మొండికత్తి కిరణ్ కుమార్, ఇంద్రపల్లి సతీష్, శీలం జగన్, బోర వెంకన్న, తరికొప్పుల పవన్, సాయి కుమార్,సతీష్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

# పేట బల్దియా పై కమలం జెండా ఎగిరేది ఖాయం

## 14 వరకే అభ్యర్థుల దరకాస్తులకు గడువు

నారాయణపేట టౌన్, జనవరి 13, మన సాక్షి:



నారాయణపేట మున్సిపాలిటీ పై ఈ సారి బిజెపి జెండా ఎగరడం ఖాయమని బిజెపి పట్టణ అధ్యక్షుడు పోషల్ వినోద్ ధీమా వ్యక్తంచేశారు. మంగళవారం ఆయన పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శులు వడ్డే దత్తు,నక్క సత్యనారాయణతో కలిసి మాట్లాడుతూ నారాయణపేట పట్టణ మున్సిపాలిటీ ఎన్నికలకు గాను వార్డులలో భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేస్తామని ఇప్పటికి 84 మంది దరఖాస్తు చేసుకోవడం జరిగిందని తెలిపారు. ఈ నెల 14వ తేదీ దరఖాస్తుల స్వీకరణకు చివరి తేదీ అని స్పష్టం చేశారు. పోటీ చేయు ఆశావాహులు రేపటి వరకు తమ తమ దరఖాస్తులు సమర్పించగలరని తెలిపారు. దాదాపు ప్రతి వార్డుకు 3-4 గురు పార్టీ నుండి పోటీ చేయుటకు ఆసక్తి చూపుతున్నారని పోటీ తీవ్రంగా ఉందన్నారు.ఎన్నికల్లో టికెట్ ఎవరికి వచ్చిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థిని వార్డు కౌన్సిలర్ గా గెలిపించాలని కోరారు. నారాయణపేట మున్సిపల్ చైర్మన్ గా ఈసారి భారతీయ జనతా పార్టీకి పట్టం కట్టడానికి పట్టణ ప్రజలు ఆసక్తిగా ఉన్నారనీ అన్నారు. బిజెపి మున్సిపల్ పీఠాన్ని కైవసం చేసుకోబోతుందని ధీమా వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం, డి కే. అరుణమ్మ నాయకత్వంలో నారాయణపేట పట్టణాన్ని అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఇవ్వాలని పట్టణ ప్రజలను కోరారు.

# విజేతలకు బహుమతులు అందజేత

వెల్దండ,జనవరి 13,మన సాక్షి:



సంక్రాంతి పండుగ సందర్భంగా మండల పరిధిలోని తిమ్మినోని పల్లి గ్రామంలో సర్పంచ్ ముడావత్ శారద హరికిషన్ నాయక్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని రంగురంగుల ముగ్గులు వేసి ఆకర్షింప చేశారు. ప్రథమ బహుమతి మాధవి ,శిరీష రూ. 5 వేలు, ద్వితీయ బహుమతి పూజిత, అనిత 3 వేలు, తృతీయ బహుమతి పల్లకి, అనిత రూ. 2 వేల రూపాయలు బహుమతులను సర్పంచ్ శారదా హరికిషన్ నాయక్, మాజీ సర్పంచ్ రామచంద్రారెడ్డి, ఉప సర్పంచ్ శైలజ శేఖర్ గౌడ్ లు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అరుణ, వార్డు సభ్యులు రవీందర్, సోనీ, మౌనిక, లక్ష్మి, శివరాజ్ తదితరులు పాల్గొన్నారు

# ఉచిత కరెంట్ పై కరపత్రాల ప్రచారం



నారాయణపేట టౌన్, జనవరి 13, మన సాక్షి:

రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఉచిత కరెంట్ గృహ జ్యోతి పథకంపై విద్యుత్ అధికారులు ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రచారం నిర్వహించారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో కరపత్రాలు పంచుతూ 2 వందల యూనిట్ల వరకు ఇళ్లకు ఉచిత కరెంట్,రైతు సంక్షేమా నికి నాణ్యమైె విద్యుత్తు సరఫరా చేస్తున్నామని తెలుపుతూ ఇది రైతు సంక్షేమ ప్రభుత్వం అన్న అంచలంచల విశ్వాసంతో పని చేస్తున్న రైతు ప్రభుత్వం అని వివరిస్తున్నారు. రైతాంగం వ్యవసాయం రంగంలో అభివృద్ధి బలోపేతం చేసే ప్రజాహిత కార్యక్రమాలు భవిష్యత్తులో కూడా నిరంతరంగా కొనసాగించేందుకు కట్టుబడే ఉన్నామని విద్యుత్ అధికారులు స్థానిక ఏ ఈ మహేష్ గౌడ్ లైన్మెన్ నరహరిగౌడ్, లైన్ ఇన్స్పెక్టర్ వెంకటయ్య ఆర్టిజెన్ ఎండి పాషా తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి వేణుగోపాల్,మాజీ కౌన్సిలర్ నవనీత, బి కే ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు క్రమశిక్షణ,స్నేహభావాన్ని పెంపొందిస్తాయి



వెల్దండ,జనవరి 13,మన సాక్షి:

క్రీడలు క్రమశిక్షణ, మానసిక ఉల్లాసాన్ని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని సర్పంచ్ మట్ట యాదమ్మ వెంకటయ్య గౌడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో (వీ పి ఎల్) వెల్దండ ప్రీమియర్ లీగ్ - 1 క్రికెట్ టోర్నమెంట్ ను ప్రారంభించారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని మొదటిసారిగా విపిఎల్ లీగ్ వన్ క్రికెట్ ను గ్రామ యువతను ప్రోత్సహించాలనే భావనతో గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంటు ఏర్పాటు చేశామని తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులు, మరియు ప్రజా ప్రతినిధులు జనగణమన జాతీయగీతంతో క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భూపతిరెడ్డి, ఉప సర్పంచ్ బస్సమోని శ్రీను ముదిరాజ్, బీఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు కనుగుల జోగయ్య , జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ జంగిలి నిరంజన్, నాయకులు సంజీవ్ కుమార్ యాదవ్, కృష్ణ ముదిరాజ్, ఎన్నం శ్రీనివాస్ రెడ్డి, ముదిగొండ రమేష్, గుద్దేటి కిష్టాల్, ఎండి రషీద్, సిర్సనగండ్ల శేఖర్, విపిఎల్ టీం ఆర్గనైజర్లు,క్రీడాకారులు పాల్గొన్నారు.

# పిహెచ్సి సబ్ సెంటర్లను సబ్ కలెక్టర్ తనిఖీ

కోటగిరి, జనవరి 13,మన సాక్షి :



పోతంగల్ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, మండలంలోని దోమలేడిగి, ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాన్ని బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహాతో, మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని రికార్డులను పరిశీలించి మత శిశు ఆరోగ్యం, క్షయ, రోగనిరోధక టీకాలతో సహా, అన్ని ప్రధాన ఆరోగ్య కార్యక్రమాలపై సమగ్ర సమీక్ష నిర్వహించి అందుతున్న వైద్య సేవలు గురించి మందులు నిల్వ పనితీరును వివరంగా అడిగి తెలుసుకున్నారు. సూపర్వైజర్ సావిత్రి, మాట్లాడి మాతా శిశు ఆరోగ్యం అసంక్రమిత వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలని ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కిరణ్, డాక్టర్ జయప్రకాష్, ఎంఎల్ హెచ్పి మీర్జా, ఏఎన్ఎంలు సవిత,రాజమణి, తదితరులు పాల్గొన్నారు

# అరైవ్ అలైవ్ ఉద్యమంలా సాగాలి

## జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్

**నారాయణపేట టౌన్, జనవరి 13, మన సాక్షి :**



దేశములోనే మెదటి సారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ము, డీజీపీ రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా అరైవ్ అలైవ్ అనే ఒక వినూతన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందనీ ఇది ఉద్యమంలా సాగాలని జిల్లా ఎస్పి డాక్టర్ వినీత్ అన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలు జిల్లాలోని అన్ని పోలీసు స్టేషన్ల పరిదిలో ఘనంగా ప్రారంభమయ్యాయనీ జనవరి 13 నుండి 24 వరకు అవగాహన కార్యక్రమాలు జరుగుతాయన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమాలలో మొదటి రోజులో భాగంగా మంగళవారం జిల్లా కేంద్రంలో ని ఒక ఫంక్షన్ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ మాట్లాడుతు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం డ్రైవర్లకు, ప్రజలకు తెలియ జేశారు. నారాయణపేట జిల్లా లో ఈ మహత్తర కార్యక్రమం ఈ ఆరైవ్ ఆలైవ్ అనే కార్యక్రమం కేవలం ఒక నినాదం కాకుండా అందరిలో రోడ్డు ప్రమాదాలు నివారించే ఒక ఉద్యమంలా ముందుకు సాగాలి అని అన్నారు. ప్రతి ఒక వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలనే వారి కుటుంబ సభ్యుల ఆశను తీర్చే కార్యక్రమం కావాలినీ రోడ్డు ప్రమాద సంఘటనలో బాధి తుల బాధలను, మరణం సంభవించిన వారి కుటుంబ సభ్యుల బాధలను, స్వయంగా తెలియచేశారు .

అలాంటి పరిస్థితిమరొక కుటుంబ ములో జరగకుండా మన అందరమూ రహదారి భద్రత నియమ నిబంధనలను పాటించవలసిన అవసరం ఉన్నదని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు యాదృచ్ఛికాలు కావు, అవి మన నిర్లక్ష్యం, అతివేగం మరియు అజాగ్రత్త వల్ల జరుగుతాయి. హెల్మెట్ ధరించడం అనేది కేవలం చలానాలనుండి, చట్టం నుండి తప్పించుకోవడానికి కాదు, అది మీ ప్రాణాన్ని కాపాడే ఆయుధం అని ప్రతీ ఒక్క వాహనదారుడు గ్రహించి విధిగ దరించాలి. ఈ అవగాహన కార్యక్రమాలు జిల్లాలోని ప్రతీ ఒక పోలీసు అధికారి విస్తృతంగా పాల్గొని అవగాహన కల్పించాలని ఇలా ఈ నెల 24 వరకు ఈ కార్యక్రమాలు కొనసాగుతాయి అని ఎస్పీ తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి, ప్రతి ఒక్కరూ భాగస్వాములు అయ్యి కార్యక్రమాన్ని విజయవంతం చేస్తూ బాధ్యతగా వాహనాలు నడపాలని కోరారు. ప్రజలకు, వాహనదారులకు డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలని ప్రమాణం చేస్తూ అవగాహన ప్రార్థన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ నల్లపు లింగయ్య,డి టి ఓ మెగా గాంధీ, ఆర్టీవో బోర్డు మెంబర్ పోషల్ రాజేష్, డాక్టర్ ప్రసాద్ శెట్టి, ప్రభుత్వ మార్చురీ డాక్టర్ తవ్సిఫ్, ఎక్లాస్పూర్, జాజాపూర్ సర్పంచ్ లు ప్రజలు పాల్గొన్నారు.

## ట్రాక్టర్ బోల్తా..తప్పిన పెను ప్రమాదం..!

**వెల్దండ,జనవరి 13,మన సాక్షి:**



వెల్దండ మండలంలోని చొక్కన్న పల్లి నుంచి బర్కత్ పల్లికి వెళ్లే రహదారి పక్కకు గల కల్వకుర్తి లిఫ్ట్ ఇరిగేషన్ డి 82 (కే ఎల్ ఐ) కాలువలో ట్రాక్టర్ బోల్తా పడిన సంఘటన చోటుచేసుకుంది. బర్కత్ పల్లి గ్రామానికి చెందిన గడిగా మల్లేష్ (32) మంగళవారం ఉదయం ట్రాక్టర్ సహాయంతో వ్యవసాయ పొలంలో మందు పిచికారి చేయడానికి వెళ్లే సమయంలో అదుపుతప్పి కాల్వలోకి పడిపోయినట్టు ఆయన తెలిపారు. డ్రైవర్ మల్లేష్ కు ప్రమాదం తప్పడంతో.. గ్రామస్తులంతా ఊపిరి పీల్చుకున్నారు. అనంతరం జేసీబి సహాయంతో ట్రాక్టర్ను బయటకి తొలగించినట్టు గ్రామస్తులు తెలిపారు.

## క్రీడాకారులకు పది వేలు అందజేత

**వెల్దండ,జనవరి 13,మన సాక్షి:**



వెల్దండ మండలంలోని గానుగట్టు తండా గ్రామపంచాయతీలో సంక్రాంతి సందర్భంగా నిర్వహించు క్రికెట్ క్రీడలకు మాజీ వైస్ ఎంపీపీ కమ్మగోని వెంకటయ్య గౌడ్ మంగళవారం గానుగట్టు తండా క్రికెట్ టీం ఆర్గనైజర్లకు రూ. 10 వేల రూపాయలు అందజేశారు. అనంతరం.. ఆయన టాస్ వేసి ఆటలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామీణ క్రీడాకారులకు తాను ఎల్లప్పుడు అండగా ఉంటానని చెప్పారు. క్రీడలలో గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ క్రీడా స్ఫూర్తిని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మౌనిక లచ్చిరాం నాయక్, ఉప సర్పంచ్, క్రీడాకారులు నాను నాయక్, లక్ష్మణ్ నాయక్,ఎన్టీఆర్ నాయక్ పలువురు క్రీడాకారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**ధర్మారం ,జనవరి 13,మన సాక్షి:**

ధర్మారం మండలంలోని కట్టినపెల్లి గ్రామంలో రాష్ట్ర డీజీపీ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు , హరి వ్,ఆలేవ్ అనే ప్రోగ్రామ్ ని కటికెనపల్లి గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఇట్టి దానిలో భాగంగా వాహన చోదకులు తప్పని సరిగా హెల్మెట్ కి ధరించాలని, కారు లేదా వేరే వాహనాలు నడిపే వారు సీట్ బెల్ట్ పెట్టుకొని డ్రైవ్ చేయాలి అని, సెల్ మాట్లాడుతూ , డ్రంక్ అండ్ డ్రైవ్ చేయకూడదు అని, ట్రాఫిక్ నియమాలని పాటించాలని ధర్మారం ఎస్ ఐ ప్రవీణ్ కుమార్ , వాహనదారులకు సూచించారు,

## జపాన్ పర్యటనకు ఎలగందల్ మోడల్ స్కూల్ విద్యార్థిని అభినంధించిన జిల్లా కలెక్టర్

**కరీంనగర్ జనవరి 13,మనసాక్షి:**



"సకురా" సైన్స్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటిన ఎలగందల్ మోడల్ స్కూల్ విద్యార్థిని గుర్రాల శివాంజలిని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అభినందించారు. తెలంగాణ మోడల్ స్కూల్ ఎలగందల్ లో ఎంపీసీ మొదటి సంవత్సరం చదువుతున్న శివాంజలి రాత పరీక్ష, స్క్రీన్ టెస్ట్ ద్వారా ఈ పర్యటనకు ఎంపికయ్యారు. రాష్ట్రం నుండి నలుగురు మాత్రమే ఈ పర్యటనకు ఎంపికవగా అందులో జిల్లాకు చెందిన శివాంజలి ఉండడం విశేషం. మే 24 నుండి 30 వరకు జపాన్ పర్యటించి అక్కడి పరిశ్రమలు, పరిశోధన సంస్థలను సందర్శిస్తారు. శివాంజలిని జిల్లా విద్యాధికారి అశ్విని తానాజీ వాకడే అభినందించారు. కార్యక్రమంలో జిల్లా సైన్స్ అధికారి జయపాల్ రెడ్డి, విద్యాశాఖ కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఎంఈఓ ఆనందం, ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్, తల్లిదండ్రులు కరుణాకర్, శారద పాల్గొన్నారు.

## విద్యుత్ ప్రజా బాట



**శేరిలింగంపల్లి,జనవరి 13,మన సాక్షి:**

వినియోగదారులకు మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సేవలు అందించాలనే లక్ష్యంతో విద్యుత్ ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి డివిజన్‌లోని బాపునగర్, గోపినగర్, ప్రశాంతినగర్‌లలో కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ విద్యుత్ శాఖ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పర్యటించారు. సందర్భంగా గృహజ్యోతి పథకం ద్వారా నెలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని, విద్యుత్ బిల్లులపై ఆదా అయ్యే మొత్తాన్ని కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలని ప్రజలకు సూచించారు. అలాగే ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నూతన సంవత్సరం, సంక్రాంతి శుభాకాంక్షల వినతి పత్రాన్ని స్థానికులకు అందజేశారు. లో–ఓల్టేజ్, లూజ్ వైర్లు, అదనపు బిల్లులు వంటి సమస్యలను పరిష్కరించడం, ట్రాన్స్‌ఫార్మర్ సామర్థ్యం పెంపు, విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మల తొలగింపు వంటి పనులు చేపడతామని తెలిపారు. ప్రజల ఫిర్యాదులను స్వీకరించి తక్షణ పరిష్కారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## కేజీబీవీలో సౌకర్యాలు మెరుగుపర్చాలి

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

**భీంగల్, జనవరి 13,మన సాక్షి**



కేజీబీవీలో పెండింగ్‌లో ఉన్న సివిల్ పనులను యుద్ధప్రతిపాదికన పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) మంగళవారం ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వసతులను పరిశీలించి, విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు.

భద్రత పై ప్రత్యేక దృష్టి:

పాఠశాల ప్రహరీ తక్కువ ఎత్తులో ఉండడాన్ని గమనించిన కలెక్టర్.. బాలికల భద్రత దృష్ట్యా వెంటనే గోడ ఎత్తు పెంచాలని సూచించారు. పాఠశాల ప్రాంగణంలోకి కుక్కలు రాకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్ గంగాధర్‌ను ఆదేశించారు. అన్ని కేజీబీవీలకు మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలని అధికారులకు స్పష్టం చేశారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు:

బోధన, బోధనేతర సిబ్బంది సమయపాలన పాటిస్తూ విధులకు హాజరు కావాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. విద్యార్థినులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు సకాలంలో అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థినుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యతనిస్తూ క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. ఆమె వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ అభిగ్యాన్ మాల్వియా ట్రెయినీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్మావి,డీఈవో అశోక్ తదితరులున్నారు..

## బస్తీ దవఖానాను సందర్శించిన డి.ఎం.హెచ్.ఓ.

**ఖమ్మం,జనవరి 13,మన సాక్షి:**



ఖమ్మం నగరంలోని వై.ఎస్.ఆర్. నగర్ కాలనీ బస్తీ దవాఖానాను సందర్శించారు. ఈ సందర్భంగా బస్తీ దవాఖానాలో అమలవుతున్న అన్ని ఆరోగ్య కార్యక్రమాలను సమగ్రంగా సమీక్షించారు. మాతా శిశు సంరక్షణ కార్డులు తప్పనిసరిగా సంబంధిత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ద్వారా జారీ చేయాలని ఆదేశించారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం ఓ.పి. సేవలను నిరంతరం సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. సమగ్ర వ్యాధి పర్యవేక్షణ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను సకాలంలో నమోదు చేయాలనీ తెలిపారు. హెచ్.ఐ.ఎం.ఎస్. ( హెచ్‌ఎంఐఎస్) డేటాను ఖచ్చితంగా, సమయానుకూలంగా నమోదు చేయాలని, అసంఖ్యాక వ్యాధుల పోర్టల్‌లో ఐ.డి.ఎస్.పి. ( ఐ డి ఎస్ పి ) పెండింగ్‌లో వున్న రిఫరల్స్‌ను మొదటి ప్రాధాన్యతతో త్వరితగతిన పరిష్కరించాలని, సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని తెలిపారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించేందుకే అరైవ్,అలైవ్ కార్యక్రమం

**కోటగిరి, జనవరి 13, మన సాక్షి :**



రోడ్డు ప్రమాదాల కారణంగా అనేక కుటుంబాలు ఇబ్బందుల పాలయ్యాయని అలాంటి పరిస్థితులు రావద్దని ఉద్దేశంతో ప్రభుత్వం, అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని ఎస్ఐ సునీల్ అన్నారు. కోటగిరి, పోతంగల్ మండల కేంద్రంలలోని స్థానిక నాయకులతో కలిసి ప్రతి గ్రామంలో వాహనాదారులతో అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ... ప్రతి వాహనదారుడు ఇంటి నుంచి బయలుదేరేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. డ్రైవింగ్ చేస్తూ ఫోన్ మాట్లాడకూడదని, రాంగ్ సైడ్ లో వెళ్లకూడదని సూచించారు. మైనర్లు బైకు నడుపుతూ పట్టుబడితే తల్లిదండ్రుల పైన కేసు నమోదు చేస్తామని, మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి పట్టుబడితే, నెల రోజులు జైలు శిక్ష, లేదా పదివేల రూపాయల జరిమానా విధిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు కల్లూరి హన్మాండ్లు (బజరంగ్ ) ఏఎస్ఐ బన్సీలాల్,సాయన్న, వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.

## గొందళి సమాజ్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**కూకట్ పల్లి,జనవరి, 13, మన సాక్షి:**



గొందళి సమాజ్ అభివృద్ధి దిశగా కుల సంఘాలు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ,తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, గొందళి సమాజ్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఏక్నాథ్ దున్గే ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర గొందళి సమాజ్ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం పి ఎస్ సి చైర్మన్ అరికెపూడి గాంధీ వివేకానంద నగర్ ఆయన ఆవిష్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ ఖైరతాబాద్‌లోని ఆయన కార్యాలయంలో సంఘం సభ్యుల నడుమ క్యాలెండర్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా అరికెపూడి గాంధీ మాట్లాడుతూ సమాజ పురోగతికి ఐక్యత, పరస్పర సహకారం కీలకమని, కుల సంఘాలు కలిసిమెలిసి పనిచేసినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ గోపిశెట్టి నిరంజన్ మాట్లాడుతూ గొందళి సమాజ్ అభివృద్ధి కోసం రాష్ట్ర అధ్యక్షుడు ఏక్నాథ్ దున్గే నిరంతరం చేస్తున్న సేవలు అభినందనీయమని ప్రశంసించారు. విద్య, సంక్షేమం, సామాజిక ఐక్యత దిశగా సంఘం చేపడుతున్న కార్యక్రమాలు ఆదర్శనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ అధ్యక్షుడు చంద్రారెడ్డి, సతీష్, తరుణ్, ప్రీతం, దత్తు రావు, టి. గురు, జి. సిద్ధు, కే. పండరీ, కే. పవన్‌తో పాటు గొందళి సమాజ్ సంఘం నాయకులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు

**తుంగతుర్తి, జనవరి 13, మన సాక్షి:**



తుంగతుర్తి పట్టణంలోని జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాలలో సూర్యాపేట జిల్లా లైన్స్ క్లబ్ ఆదేశాల మేరకు తుంగతుర్తి మండల లైన్స్ క్లబ్ అధ్యక్షులు పోలవరపు సంతోష్ పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ పర్వదినాల మహిళలకు అధిక ప్రాధాన్యంతో ముందస్తుగా ముగ్గుల పోటీలను పెట్టడం జరిగిందన్నారు. అదేవిధంగా విద్యార్థులకు క్రికెట్ పోటీలను కూడా పెట్టి వారికి బహుమతులను ఇవ్వడం జరిగిందన్నారు. ముగ్గుల పోటీలలో గ్రామంలోని మహిళలు 15 మంది పోటీలో పాల్గొనగా ఫస్ట్ ప్రైజ్ బొంకూర్ అరుణ 500 రూపాయలు ఒక టిఫిన్ బాక్స్. రెండో బహుమతి జటంగి శిరీష నగదు 300 రూపాయలు ఒక టిఫిన్ బాక్స్ మూడో బహుమతి తాటి భార్గవి 200 రూపాయలు ఒక టిఫిన్ బాక్స్ తదుపరి కన్సోలేషన్ ప్రైజులు ప్రతి ఒక్కరికి చిన్న టిఫిన్ బాక్సులు ఇవ్వడం జరిగింది . అదే విధంగా విద్యార్థులు పురుషులకు క్రికెట్ మ్యాచ్ లో ఫస్ట్ ప్రైజ్ గెలిచినవారు జటంగి మధు టీం 11మందికి ప్లేట్లను ఇవ్వడం జరిగింది రెండో బహుమతి ఉప్పుల మహేష్ 11 మంది టీంకు టిఫిన్ బాక్స్ లను ఇవ్వడం జరిగింది. మొదటి సంవత్సరం లైన్స్ క్లబ్ వారు ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా లైన్స్ క్లబ్ మండల అధ్యక్షులు పాలవరపు సంతోష్ ఉపాధ్యక్షులు తల్లాడ కేదారి ట్రెజరర్ గుండ గాని రాము సభ్యులు ఓరుగంటి సుభాష్ శ్రీనివాస్ గుడుపూరి లక్ష్మణరావు సంజీవ శ్రీనివాస్ గిరి పలువురు లైన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# గంగమ్మను రాజకీయాల్లోకి లాగితే మట్టిలో కొట్టుకుపోతారు

**ఆలయకమిటీ లెక్కలపై విచారణకు సిద్ధం**

**సీటీఎం నలవీర గంగమ్మ ఆలయ కమిటీ సభ్యులు**



**మదనపల్లె టౌన్, జనవరి 13, మన సాక్షి :**

300 ఏళ్ల ఘనచరిత్ర కలిగిన శక్తివంతమైన సీటీఎం నలవీర గంగమ్మ ఆలయంపై తప్పుడు కథనాలు రాయించిన వారు మట్టి కొట్టుకుపోతారని ఆలయ కమిటీ సభ్యులు ధ్వజమెత్తారు. మంగళవారం సీటీఎం గంగమ్మ ఆలయం ఎదుట కమిటీ సభ్యులు మీడియాతో మాట్లాడుతూ..2014 నుంచి తాము ఒక కమిటీగా ఏర్పడి గంగమ్మ ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. బండలమిద్దెలో ఉన్న గంగమ్మ ఆలయాన్ని సుమారు 2 కోట్లకు పైగా ఖర్చుచేసి జిల్లాలోనే గొప్ప ఆలయంగా అభివృద్ధి చేశామన్నారు.

కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధిని చూసి ఓర్వలేని ఒకరిద్దరు రాజకీయ స్వప్రయోజనాల కోసం ఆలయ కమిటీని, గంగమ్మ ప్రతిష్టను దిగజారుస్తూ ఓ పత్రికలో అవాస్తవాలు, అభూతకల్పనలతో వార్త రాయించారన్నారు. అమ్మవారి బంగారు, వెండి ఆభరణాలు, బ్యాంకు అకౌంట్లు, లెక్కలు పక్కాగా ఉన్నాయని, తాము ఎవరి ముందైనా చూపించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇద్దరు రాజకీయ సైంధవులు అకారణంగా తమపై ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోమన్నారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధి కమిటీ ఏర్పడి, అమ్మవారి ఆలయాన్ని అభివృద్ధి చేయడంతో పాటు ఏటా గంగజాతర ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. ఆలయ ఆదాయం, ఖర్చులకు సంబంధించి లెక్కలు పక్కాగా ఉన్నాయన్నారు. అనవసర ఆరోపణలు చేస్తూ గుడి జోలికి వచ్చిన వారు బాగుపడినట్లు చరిత్రలో లేదన్నారు. ఆరోపణలు చేస్తున్న వ్యక్తులు అమ్మవారి ఆలయం ఎదుట నిలబడి ప్రమాణం చేయాలని సవాల్ విసిరారు. నాలుగు గ్రామాల ప్రజలకు హక్కు ఉన్నటువంటి ఆలయానికి సంబంధించి ఎప్పుడు లెక్కలు చూపమన్నా తాము సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రతి గ్రామం నుంచి పెద్దలను తీసుకువచ్చి కొత్త కమిటీ ఏర్పాటుచేసినా తాము అభ్యంతరం తెలపమన్నారు. కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు సీటీఎం--1 సర్పంచ్ ఆనందపార్ధ సారధి, పారపట్ల సురేంద్రరెడ్డి, వెలుగుచంద్ర, పొగాకు ప్రతాప్, ఓసూరి కిరణ్‌కుమార్, వినోద్ కుమార్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఉప్పు మహేంద్ర, గౌరనీలు, మురళీ, సుబ్బయ్య, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## నాలల విస్తరణ పనులను ఎమ్మెల్యే గాంధీ పరిశీలన



**శేరిలింగంపల్లి,జనవరి 13,మన సాక్షి:**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఎస్ఎన్ డి పి ఫేజ్--2లో భాగంగా రూ.79 కోట్ల 58 లక్షల అంచనా వ్యయంతో చేపట్టిన నాలల విస్తరణ పనులు వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారంగా నిలుస్తాయని ఎమ్మెల్యే గాంధీ తెలిపారు. చందానగర్ డివిజన్ పరిధిలోని శాంతినగర్ కాలనీలో పటేల్ చెరువు అలుగు నుండి గంగారం చెరువు వరకు రూ.18 కోట్ల 92 లక్షలతో నిర్మిస్తున్న రసీసీ బాక్స్ డ్రైన్, నాల విస్తరణ పనులను సీనియర్ నాయకులు రఘునాథ్ రెడ్డి తో కలిసి ఆయన పరిశీలించారు. పనులు నాణ్యత ప్రమాణాలతో, యుద్ధప్రాతిపదికన పూర్తి చేసి వర్షాకాలానికి ముందే ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఎమ్మెల్యే గాంధీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, వెంకటేశ్వర రావు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయానికి ప్రతీక సంక్రాంతి

**మదనపల్లె టౌన్, జనవరి 13, మన సాక్షి :**



మన సంస్కృతి, సంప్రదాయాలకు సంక్రాంతి ప్రతీకగా నిలుస్తుందని జ్ఞానాంబిక డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్.రాటకొండ గురు ప్రసాద్ తెలిపారు. మంగళవారం కళాశాలలో సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో రంగవల్లులు వేశారు. పొంగళ్లు చేసి, భోగిమంటలు వేసి సందడి చేశారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆర్.గురుప్రసాద్ మాట్లాడుతూ... భిన్న సంస్కృతులు కలిగిన భారతదేశంలో అనేక పండుగలు ఉన్నాయని, ప్రతి పండుగ విశిష్టతను తెలుసుకోవాలన్నారు. ప్రకృతితో ముడిపడిన పండుగ సంక్రాంతి అని, నాలుగురోజుల పండుగలో నాలుగు విధాలైన పరమార్థాలున్నాయన్నారు. వీటిని యువత తెలుసుకోవాలన్నారు. మన సంస్కృతిని ప్రేమిస్తూ, ముందు తరాలకు అందించడం మనందరి బాధ్యత అన్నారు. సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సురభి రమాదేవి, వైస్ ప్రిన్సిపాల్ రాఘవేంద్ర, పీడీ శరత్‌నాయక్, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో చిన్నారులకు పతంగుల పంపిణీ



**నాచారం,జనవరి13,మన సాక్షి:**

నాచారం డివిజన్ లో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని బీజేపీ జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు రాగిరి మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో పతంగుల పంపిణీ చేశారు.నాచారం డివిజన్ పరిధిలోని ఎర్రకుంట, అంబేద్కర్ నగర్ కాలనీలలో బీజేపీ నేతలు చిన్నారులకు పతంగులను పంపిణీ చేసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.సంక్రాంతి పండుగను ప్రజలతో కలిసి ఆనందంగా జరుపుకుంటూ, సంప్రదాయాలను కాపాడుతూ, ప్రజలతో మమేకమై బీజేపీ ముందుకు సాగుతోందని ఈ సందర్భంగా నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాచారం డివిజన్ బీజేపీ అధ్యక్షులు నవీన్ కుమార్, మల్కా ప్రకాష్, అనిత పద్మారెడ్డి, అభిషేక్ గౌడ్,ఉదయ్ కిరణ్ రెడ్డి, సాయి గౌడ్, ఆనంద్ గుప్తా, శ్రీమూర్తి నాగరాజు, బాలు, బాలకృష్ణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నూతన సర్పంచులు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలి



**కంగ్టి, జనవరి 13, మన సాక్షి :**

సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల పరిధిలోని తడ్కల్ నూతన సర్పంచ్ ఎలిచల సుగుణ మల్లారెడ్డి,ఉప సర్పంచ్ సమీర్ లు గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని జహీరాబాద్ ఎంపీ సురేశ్ కుమార్ శెట్కార్ అన్నారు. నారాయణఖేడ్ లో మంగళవారం నూతన సర్పంచులకు శాలువాతో సత్కరించి జ్ఞాపికలను అందించారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని, నూతన పాలకవర్గాలు అభివృద్ధికి సహకరించాలని ఎంపీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజీవరెడ్డి, నగేశ్ శెట్కార్, రాకేశ్ శెట్కార్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ హమీద్, మనోహర్ బాబు సాబ్,సమీర్, గ్రామ వార్డు సభ్యులు తదితరులు ఉన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీలు

**శంకర్‌పల్లి,జనవరి 13,మన సాక్షి:**



సంక్రాంతి పండగను పురస్కరించుకొని చైతన్యపురి డివిజన్ లో బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు శివప్రకాశ్, ఫనిగిరి కాలనీ లక్ష్మీనరసింహ స్వామి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు మంగళవారం సందడిగా జరిగాయి. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలలో పాల్గొని గెలిచిన మహిళలకు వారు బహుమతులు అందజేశారు. చిన్నారులకు గాలిపటాలు పంపిణీ చేశారు. అనంతరం శివప్రకాష్ మాట్లాడుతూ ప్రజలందరికీ భోగి సంక్రాంతి కనుమ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజల జీవితంలో నిత్యం వెలుగు వెరీ జిల్లాలని లక్ష్మీ నరసింహ స్వామి కరుణ కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని పండగను సంతోషంగా జరుపుకోవాలని కోరుకున్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ విటల్ రెడ్డి, మహిళా డివిజన్ అధ్యక్షురాలు నాగలక్ష్మి, కాలనీ ప్రెసిడెంట్ అజయ్ కుమార్, సెక్రెటరీ కనకరాజు, తోట శ్రీనివాస్ యాదవ్, రవి యాదవ్, కెవి స్వామి, గన్ మెన్ శ్రీనివాస్, పోలీస్ శీను, అంజిబాబు, శ్రీహరి, కామేష్, తరుణ్, భరత్ బాబు, బొట్టు నిఖిల్, శివ, మణికంఠ, మల్లికార్జున యాదవ్, గణేష్, గని, మహేష్, నాగరాజు ఉన్నారు.

## ప్రజాబాటలో విద్యుత్ శాఖ అధికారులు

**నారాయణపేట టౌన్,జనవరి 13,మన సాక్షి:**



నారాయణ పేట జిల్లా కేంద్రంలో సింగార్ బేస్, శ్రీనగర్ కాలనీ,శ్యాసన్ పల్లి రోడ్డులో విద్యుత్ సమస్యలపై విద్యుత్ శాఖ మంత్రి భట్టి విక్రమార్క ఆదేశానుసారం జిల్లా విద్యుత్ శాఖ అధికారులు ప్రజాబాట కార్యక్రమంలో పాల్గొన్నారు. కాలనీలోని ఇంటింటికి తిరిగి విద్యుత్ సరఫరా, ఓల్టేజి తదితర సమస్యలను అడిగితెలుసుకున్నారు. అలాగే సరస్వతి నగర్ లో సుమారు 130 ఇళ్లు ఉన్నాయి. విద్యుత్ సదుపాయాలు లేక ఇబ్బందులను ఎదుకొంటున్నామని, కాలనీ ప్రజలు అధికారుల ముందు వాపోయారు. పై కాలనీలకు వీదులకు నూతన విద్యుత్ స్తంభాలు 45 అవసరమవుతాయని అధికారులకు వినతిపత్రాన్ని అందించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఏవైనా సమస్యలు తమ దృష్టికి తీసుకువస్తే అక్కడికక్కడే పరిష్కరించే దిశలో ప్రజాబాట కార్యక్రమాని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్ ఈ నవీన్ కుమార్,డిఈ నర్సింహా రావు, ఏ ఈ మహేష్ కుమార్ గౌడ్, లైన్ మెన్లు, జిల్లా విద్యుత్ కాంట్రాక్టు అసోసియేషన్ అధ్యక్షుడు పోలేమోని కృష్ణ కాలనీ వాసులు లక్ష్మీ కాంత్ ,వెంకట్రామరెడ్డి,శివారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత వారోత్సవాలు

**అర్వపల్లి,జనవరి 13,మన సాక్షి:**



రోడ్డు ప్రమాదాలు లేకుండా, ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని అర్వపల్లి ఎస్సై ఈట సైదులు అన్నారు.మంగళవారం జాతీయ రోడ్డు భద్రత మాస ఉత్సవాల సందర్భంగా, స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఈ నెల రోజులపాటు ప్రజలకు రోడ్డు భద్రత నియమ నిబంధనలను తెలియజేస్తామని అన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణం చేయొద్దని అన్నారు. ప్రజలకు విద్యార్థులకు ప్రజాప్రతినిధుల ద్వారా రోడ్డు భద్రత వారోత్సవాల గురించి తెలియజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ అధికారులు ప్రజా ప్రతినిధులు యువకులు మేధావులు విద్యార్థులు అందరు కూడా పాల్గొని ప్రజలను మేల్కొల్పాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీకాంత్, ఎండిఓ, ఎంఈఓ, డాక్టర్ నగేష్, సర్పంచ్ చిల్లంచర్ల విద్యాసాగర్, జెడ్ పి హెచ్ ఎస్ హెడ్మాస్టర్ శ్రీదేవి, పి ఈ టి మల్లేష్, పాల్గొన్నారు

## దేశ సేవలో కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు

**అర్వపల్లి,జనవరి 13,మన సాక్షి:**



స్వాతంత్ర ఉద్యమం ప్రారంభమైనప్పటి నుండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ సేవాదళ్ కార్యకర్తలు దేశ సేవకు అంకితమైనట్లు సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు, ఆలేటి మాణిక్యం అన్నారు. మంగళవారం జిల్లా సేవాదళ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. జాతీయ కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షుడు లాల్జీ దేశాయ్, రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ వాళ్ళ ఆదేశాలతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. సూర్యాపేట జిల్లాలో ఎ ఐ సి సి సభ్యులు, రామ్ రెడ్డి సర్వోత్తమ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు గుడిపాటి నరసయ్య, మార్కెట్ చైర్మన్ వేనారెడ్డి, పోతు భాస్కర్ సహకారంతో జిల్లాలో ప్రతి మండల నుండి 1000 మంది సభ్యులను చేర్పిస్తామని అన్నారు,. జాజిరెడ్డిగూడెం మండలం అధ్యక్షుడు బోర్ర గిరిబాబు, అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలేటి మాణిక్యం, రామ్మూర్తి, పాల్గొన్నారు

## నడికూడాలో జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలు

**గుర్రంపొడు, జనవరి 13,మన సాక్షి:**



నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం నడికూడా గ్రామంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకుని అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్గొండ జిల్లా గ్రామీణ స్థాయి కబడ్డీ పోటీలను మంగళవారం ఘనంగా ప్రారంభించారు.ఈ పోటీలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన గుర్రంపోడు ఎస్సై బోదాసు రాజు రిబ్బన్ కట్ చేసి క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, క్రీడలు శారీరక ధృఢత్వాన్ని, మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని, యువత దురలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో ఇలాంటి పోటీలు నిర్వహించడం ద్వారా క్రీడాకారులలో దాగి ఉన్న ప్రతిభను వెలికితీయవచ్చని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరి ముత్తమ్మ- వెంకటయ్య, ఉప సర్పంచ్ సాయి కుమార్, మాజీ ఉప సర్పంచ్ మదనబోయిన శంకర్, వార్డు మెంబర్లు కలకొండ శ్రీకాంత్, బద్దెపాక పరమేష్, మాతంగి యాదగిరి, వడ్డెగోని రఘు, గ్యార స్వామి, నామ వెంకన్న, మాజీ స్కూల్ చైర్మన్ సహదేవ, గ్రామ నాయకులు మదనబోయిన చంద్రయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు దాసరి సైదులు, అంబేద్కర్ యూత్ సభ్యులు నరేష్, శంకర్, కిరణ్, సైదులు, అంజి, నాగరాజు, కార్తీక్, బద్రి, జాని, చందు, రాఖీ, పాండు, నందు, ప్రవీణ్, మాజీ వార్డు మెంబర్లు లక్ష్మయ్య, పురుషోత్తం, సైదులు, యూత్ సభ్యులు యాదగిరి, సామెల్ రాజు, బిక్షం, నర్సింహా, సతీష్, శివ, రేవంత్, వినోద్, సతీష్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన కబడ్డీ జట్లు ఉత్సాహంగా పోటీలలో పాల్గొన్నాయి.

## సీఎం సహాయ నిధి పేదలకు ఆపన్నహస్తం

**శేరిలింగంపల్లి,జనవరి 13,మన సాక్షి:**

హఫీజ్పేట్ డివిజన్ పరిధిలోని శారదా నగర్ కాలనీకి చెందిన యలమంచిలి మందాకిని దేవికి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ (సీఎంర్ఫ్ --లోకల్) ద్వారా మంజూరైన రూ 5,00,000/- ఆర్థిక సహాయ పత్రాన్ని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో కలిసి బాధిత కుటుంబానికి అందజేశారుఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ సీఎం సహాయ నిధి పేదలకు ఆపన్నహస్తంలా నిలుస్తోందని, ప్రజాక్షేమమే తెలంగాణ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయి నేనీ చంద్రకాంత్ రావు, శర్మ తదితర నాయకులు పాల్గొన్నారు.



## అనారోగ్యానికి గురైన రషీద్ కు ఆర్థిక సహాయం

**చింతపల్లి,జనవరి 13,మన సాక్షి:**



చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామానికి చెందిన ఎండి రషీద్ అనారోగ్యానికి గురై ఉండడంతో విషయం తెలుసుకున్న స్థానిక సర్పంచ్ కాశగోని వెంకటయ్య, మంగళవారం వారిని పరామర్శించి 10,000 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా వారికి అందజేశారు. వీరి వెంట బిజెపి నాయకులు సందు పట్ల రాజేష్ సాగర్,పోలే నరేష్, టిడిపి నాయకులు ఉప్పల రమేష్, గోవింద్ రాజు, అన్వర్, లక్ష్మణాచారి తదితరులు వీరు వెంట ఉన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్**

**నల్లగొండ,నవంబర్ 13,మన సాక్షి:**



నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి ద్వారా ప్రజలకు ఇంకా మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. ఆస్పత్రి లోపల,బయట ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలని, డాక్టర్లు, సిబ్బంది సమయపాలన పాటించాలని చెప్పారు. మంగళవారం ఆయన నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిని తనిఖీ చేశారు. మాత, శిశు సంరక్షణ కేంద్రంలో ఓపి, స్కానింగ్, వైద్యులు , సిబ్బంది హాజరు రిజిస్టర్లు తనిఖీ చేశారు. వివిధ చికిత్సల నిమిత్తం ఆస్పత్రికి వచ్చిన రోగులతో ఆయన ప్రత్యక్షంగా మాట్లాడారు. స్కానింగ్ సెంటర్ ను తనిఖీ చేసి రోజుకు ఎంత మందికి స్కానింగ్ చేస్తారని ? ఇన్ పేషెంట్లు? ఔట్ పేషెంట్ల వివరాలను అడిగి తెలుసుకునరు. అనంతరం పక్కనే ఉన్న దివ్యాంగుల ధ్రువపత్రాల జారీ కేంద్రాన్ని, రోగుల సహాయకులు వేచి ఉండే గదిని తనిఖీ చేశారు. వెయిటింగ్ హాల్ ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని, టాయిలెట్స్ ప్రతిరోజు శుభ్రపరచాలని, వెయిటింగ్ హాలు కు బోర్డు ఏర్పాటు చేయాలని శానిటేషన్ ఇంచార్జిని ఆదేశించారు.

ధ్రువపత్రానికై యూ డి ఐ డి కేంద్రానికి వచ్చిన నార్కెట్ పల్లికి చెందిన సైదమ్మ ,తుమ్మడం గ్రామానికి చెందిన నాగరాజులతో ఆయన మాట్లాడి ఎప్పుడు వచ్చారని?ఏ రోజు స్లాట్ ఇచ్చారని? యు డి ఐ డి లో ధ్రువపత్రాల జారీ ప్రక్రియను అడిగి తెలుసుకున్నారు. 823 మందికి స్కానింగ్ నిర్వహించినప్పటికీ, పరీక్షలు నిర్వహించడం, ధ్రువపత్రాలు జారీ చేయడం ఉందని యు డి ఐ డి ఇంచార్జి తెలుపగా, కేసులు పెండింగ్ లో లేకుండా చూడాలని, పని వేగవంతం చేయాలని, పెండెన్సీ తగ్గించాలని ఆదేశించారు. దివ్యాంగుల ధ్రువపత్రాల జారిపై డిఆర్డిఓ శేఖర్ రెడ్డి జిల్లా కలెక్టర్ కు వివరించారు. మరుగుదొడ్లను తనిఖీ చేసి ఎప్పుడు వాటిని పేషెంట్లకు అందుబాటులో ఉంచాలని,రోజు రెండుసార్లు టాయిలెట్లు శుభ్రం చేయాలని నిర్వాహకులను ఆదేశించారు.అనంతరం క్రిటికల్ కేర్ విభాగాన్ని కలెక్టర్ సందర్శించి స్కిన్, ఓపి ,ఫిజియోథెరపీ విభాగాలను తనిఖీ చేశారు.కొంతమంది అవుట్సోర్సింగ్ ఉద్యోగులు సమయానికి రాకపోవడాన్ని గమనించిన జిల్లా కలెక్టర్ డాక్టర్లు, సిబ్బంది అందరూ సమయం ప్రకారం విధులకు హాజరు కావాలని, ఆలస్యంగా వచ్చిన వారందరికీ మేమోలు జారీ చేయాలని ఆస్పత్రి సూపరింటెండెంట్ నేత నరసింహా రావును ఆదేశించారు.

కాగా క్యాంటీన్ మరమ్మతులకు నిధులు మంజూరు చేయాలని సూపరింటీండెంట్ జిల్లా కలెక్టర్ కు విన్నవించారు.జిల్లా కలెక్టర్ వెంట జిజిహెచ్ సూపరింటీండెంట్ నేత నరసింహారావు డి ఆర్ డి ఓ శేఖర్ రెడ్డి, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ నాగేష్, డాక్టర్ స్వరూప, డాక్టర్ వందన తదితరులు ఉన్నారు.

## గృహజ్యోతి ఫ్రీ కరెంట్ పత్రాలు పంపిణీ




**గరిడేపల్లి,జనవరి 13,మన సాక్షి:**

గృహజ్యోతి ఫ్రీ కరెంటు పత్రాల పంపిణీ గరిడేపల్లి మండలం వెలిదండ గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గృహజ్యోతి ఫ్రీ కరెంటు పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు సంబంధించిన పత్రాలను గ్రామ సర్పంచ్ చెన్నగాని సాంబయ్య పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచి చెన్నగానీ సాంబయ్య మాట్లాడుతూ పేద మధ్యతరగతి కుటుంబాలపై విద్యుత్ భారం తగ్గించడమే గృహజ్యోతి పథకం ప్రధాన లక్ష్యమని తెలిపారు ప్రతి అర్హ కుటుంబానికి పథకం ప్రయోజనం అందేలా గ్రామ పంచాయతీ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.ఈ గ్రామంలోని అన్ని వర్గాల పేద ప్రజలకు ఈ పథకం వర్తించేలాగా చూస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలోగ్రామపంచాయతీ కార్యదర్శి వార్డు సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో 'శ్రమదానం'

**బుడ్డారెడ్డిగూడెం రహదారికి విముక్తి**

**గుర్రంపోడు, జనవరి 13,మన సాక్షి:**




నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలం బుడ్డారెడ్డిగూడెం గ్రామంలో మంగళవారం సామాజిక స్ఫూర్తితో కూడిన కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ సింగం బాలకృష్ణ స్వయంగా రంగంలోకి దిగి, యువతతో కలిసి రహదారిపై ఆటంకంగా ఉన్న కంపచెట్లను తొలగించి బాటసారుల కష్టాలను తీర్చారు.బుడ్డారెడ్డిగూడెం నుండి కొప్పోలు వెళ్లే రహదారికి ఇరువైపులా ముళ్లపొదలు, కంపచెట్లు ఏపుగా పెరగడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మలుపుల వద్ద ఎదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు జరుగుతుండటంతో, సర్పంచ్ సింగం బాలకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకున్నారు. గ్రామ యువతను ఏకం చేసి రహదారికి ఇరువైపులా ఉన్న పిచ్చిమొక్కలను స్వచ్ఛందంగా తొలగించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బొల్లం వంశీ, వార్డ్ మెంబర్ జెల్లా సైదులు, బొల్లం సంతోష్ ,రామకృష్ణ, సింగం ప్రవీణ్ కుమార్, సింగం శంకర్, సింగం రమేష్, బొల్లం నరేష్, బొల్లం సైదులు, నిరంజన్, నాగరాజు, పిచ్చయ్య, బొల్లం లింగయ్య, బొమ్మ కొండలు, జెల్లా శంకర్, జెల్లా నాగరాజు, పార్సల్ సైదులు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులకు బిల్లు విడుదల

**గరిడేపల్లి,జనవరి 13,మన సాక్షి:**



ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు బిల్లులు విడుదల తెలంగాణ ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా ఇంటి నిర్మాణ పనులు చేపట్టినటువంటి తరువాత వివిధ కారణాలవల్ల ఆగిపోయిన ఎల్-3 కేటగిరీ లబ్ధిదారుల బిల్లులను విడుదల చేస్తున్నట్లు హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వి.పి గౌతమ్ తెలిపారు కలెక్టర్ల నుంచి నివేదికను తెప్పించుకున్న అనంతరం అర్హులైన సుమారు 1 1,072 మంది లబ్ధిదారులకు రూ, 12,17 కోట్ల బిల్లులను విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు ఇటీవల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వరంగల్ లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ బిల్లు చెల్లింపు అంశాన్ని పరీక్షించాలంటూ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు

## ఎన్నికల హామీ అమలు



**గుర్రంపోడు,జనవరి 13,మన సాక్షి:**

నల్లగొండ జిల్లా గుర్రంపోడు మండలంలోని తేనెపల్లి తండా సర్పంచ్ రజిత జవహర్ లాల్ నాయక్ తన సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు.గ్రామంలో ఎవరైనా మరణిస్తే వారి అంత్యక్రియల ఖర్చుల కోసం ఆర్థిక సహాయం అందజేస్తానని ఆమె హామీ ఇచ్చారు.ఈ హామీలో భాగంగా మంగళవారం తేనెపల్లి తండాలో అనారోగ్యంతో మృతి చెందిన ఆంగోతు సక్రి కుటుంబానికి 5,000 రూపాయలు తక్షణ ఆర్థిక సహాయం అందజేశారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం స్వయంగా సర్పంచ్ మాట నిలబెట్టుకోవడంపై తండావాసులు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో తేనేపల్లి తండా మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి సేవాసమితి క్యాలెండర్ ఆవిష్కరణ



**సూర్యాపేట,జనవరి 13,మన సాక్షి:**

శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన ఆంగ్ల సంవత్సర క్యాలెండర్ ను సూర్యాపేట జిల్లా కేంద్రం లోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయం లో మంగళ వారం కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీ వాసవి సేవాసమితి సూర్యాపేట జిల్లా గౌరవ సలహాదారులు గోపారపు రాజు అధ్యక్షులు బచ్చు పురుషోత్తం ప్రధాన కార్యదర్శి దేవర శెట్టి నాగరాజు లు మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనముగా స్థాపించిన శ్రీ వాసవి సేవా సమితి ద్వారా సమాజంలోని అట్టడుగు పేద వర్గాలకు సేవలు అందించనున్నట్లు తెలిపారు. మొట్ట మొదటిసారి శ్రీ వాసవి సేవా సమితి ద్వారా సూర్యాపేటలోని పలు దేవాలయాలలో వేంచేసియున్న దేవతామూర్తులతో రూపొందించిన క్యాలెండర్ ను భక్తులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో శ్రీ వాసవి సేవా సమితి ద్వారా బతుకమ్మ పాటల పుస్తకం తో పాటు, భక్తి మాల పుస్తకము రూపొందించినట్లు తెలిపారు. త్వరలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారం ఏర్పాటు చేసుకొని పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. సమాజ సేవలో ఆసక్తి గల వారు సభ్యులుగా చేరవచ్చు అన్నారు. 9 సంవత్సరముల క్రితం పూరి సురేష్ శెట్టి స్థాపించిన శ్రీ వాసవి సేవాసమితి అంచలంచెలుగా ఎదుగుతూ ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సోమ ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు పోతుగంటి వెంకటేశ్వర్లు, కలకోటి నరసయ్య సహాయ కార్యదర్శులు బచ్చు శ్రీనివాస్(టిటిడి) తప్సి అనిల్ కుమార్ వీరవేల్లి విజయ్ శంకర్, మహంకాళి ప్రణీత్,వాసాచంద్రశేఖర్ కమిటీ సభ్యులు పోలా లక్ష్మీనారాయణ,కోట శివ,చల్లా శశిధర్, కొండ అనిల్, బిక్కుమల్ల సంతోష్,మిర్యాల పవన్, బెలిదే అంజయ్య,గుడిపాటి రమేష్,గోళ్ళ శ్రీనివాసు పాల్గొన్నారు.


## మీడియా అకాడమీ ద్వారా జిల్లా జర్నలిస్టులకు నైపుణ్య శిక్షణ

**నల్లగొండ,జనవరి 13,మన సాక్షి:**

నల్గొండ జిల్లాకు చెందిన వర్కింగ్ జర్నలిస్టుల వృత్తి నైపుణ్యాలను పెంపొందించడం లో భాగంగా తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో ఈనెల 23, 24 తేదీలలో ప్రత్యేక శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నట్లు తెలంగాణ మీడియా అకాడమీ సెక్రెటరీ ఎన్. వెంకటేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ మీడియా అకాడమీ ఆడిటోరియంలో ఈ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అయిన వెల్లడించారు.ఈ శిక్షణలో పాల్గొనదలచిన ఆసక్తి ఉన్న నల్గొండ జిల్లాకు చెందిన జర్నలిస్టులు వారి పేర్లను ఈ నెల 20 లోగా నల్గొండ జిల్లా పౌర సంబంధాల అధికారి వద్ద నమోదు చేసుకోవాలని తెలిపారు. పూర్తి వివరాలకు ,పేరు నమోదుకు నల్గొండ జిల్లా సమాచార ,పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో సంప్రదించాలని ఆయన కోరారు.జిల్లాలోని జర్నలిస్టులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## బండరామారం వాసికి ఓయూ గౌరవ డాక్టరేట్ పట్టా..

**తుంగతుర్తి,జనవరి 13, మన సాక్షి:**



తుంగతుర్తి మండల పరిధిలోని బండరామారం గ్రామానికి చెందిన చల్లా రామయ్య (అలియాస్ రాము) ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి గౌరవ డాక్టరేట్ అందుకున్నారు. కడు పేదరికంలో పుట్టినా, చిన్ననాటి నుండి చదువు అంటే ఇష్టం పెంచుకున్నాడు. తానా ప్రాథమిక విద్యాన్ జెడ్ పి హెచ్ ఎస్.బండరామారము ఉన్నత విద్యను జెడ్ పి హెచ్ ఎస్.తుంగతుర్తి, ఇంటర్మీడియట్ డి జి ఆర్ ఎం.కలశాల లో పూర్తి చేశాడు. 2008 లో ఎంసెట్.లో ఉత్తీర్ణత సాధించి అన్నయ్యల ఆర్థిక సహాయంతో పాటు ట్యూషన్స్ చెప్పుకుంటు 2022 లో బి టీచ్.పూర్తి చేశాడు. తదనశీతరం ఐఐటి.నిర్వహించె జి ఎ టి ఈ. పరీక్ష లో ఉత్తిర్నాత సాదించి 2014 లో ఎం టీచ్.పూర్తి చేశాడు. హైదరాబాద్ లో పలు ఇంజనీయింగ్ కలశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా చేస్తు 2108 లో పీహెచ్డీ. కోర్సు లో చేరాడు. 2023 లో విద్యుత్ శాఖలో వచ్చిన ఉద్యోగ భాద్యతలను నిర్వహిస్తూ చదువును ఆపేయకుండా, ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్ విభాగం నందు అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఈవీసీ శేఖర రావు, ఓయూ ప్రొఫెసర్ పీ.సతీష్ కుమార్ పర్యవేక్షణలో "ఏ నోవెల్ కంట్రోల్ ఫర్ హైబ్రిడ్ రెన్యువబుల్ ఎనర్జీ సోర్స్ అండ్ గ్రిడ్ కనెక్టెడ్ ఎలక్ట్రిక్ వెహికల్ చార్జింగ్ స్టేషన్ యూజింగ్ పార్షల్ పవర్ చార్జింగ్ సర్క్యూట్ టోపాలజీ" అనే అంశంపై పరిశోధన చేశారు. దీంతో చల్ల రామయ్య ఓయూ నుండి గౌరవ డాక్టరేట్ అందుకోవడంతో కుటుంబ సభ్యులు, బండరామారం ప్రజలు, పలువురు ఆయనను అభినందించి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ తన చదువుకు సపోర్టు చేసినా అన్నయ్యలు శ్రీధర్, నగేష్, తమ్ముడు లక్ష్మణ్, అక్క సరిత మరియు వదినలు మాదవి, సునీత లకు కృతజ్ఞతలు తెలియజేసాడు.

## మహిళలకు ముగ్గుల పోటీలు

**తుంగతుర్తి,జనవరి 13, మన సాక్షి:**



తుంగతుర్తి మండల పరిధిలోని గొట్టిపర్తి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నూతన సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న పత్రికా సమావేశంలో మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అంటేనేమహిళా మణులకు ముందస్తుగా సంక్రాంతి పండుగకు ముగ్గుల పోటీలను నాతోపాటు ఐకెపి నిర్వాహకులు లైన్స్ క్లబ్ నిర్వాహకుల సహకారంతో గొట్టిపర్తిలో ముగ్గుల పోటీలను ప్రారంభించడం జరిగిందన్నారు. గ్రామ సర్పంచ్ చిలుకల మంజుల వెంకన్న పత్రికా సమావేశంలో మాట్లాడుతూ మా గ్రామంలోని మహిళలకు మొట్టమొదటిసారిగా తెలంగాణ ప్రభుత్వంలో నూతన సర్పంచిగా నా బాధ్యతలు చేపట్టిన తర్వాత నా సంతోషంతో సంక్రాంతి ముందు గ్రామంలోని మహిళలందరిని పిలిచి ముగ్గుల పోటీలను ప్రారంభించడం జరిగిందన్నారు. ఈ ముగ్గుల పోటీలలో గ్రామంలోని మహిళలు 24 మంది పాల్గొనడం జరిగింది అందులో మొదటి బహుమతికి 2500 రెండవ బహుమతికి 2000 మూడో బహుమతికి 1500 నాలుగో బహుమతికి 1000 రూపాయలు చొప్పున మహిళలకు ఇస్తూ ఇంకా మిగిలిన మహిళలందరికీ ఒక్కొక్కరికి 300 రూపాయలు నగదు ఒక టిఫిన్ బాక్స్ ను ప్రజెంటేషన్ కన్సిలేషన్ బహుమతిగా ఇవ్వడం జరిగిందన్నారు.మహిళలందరూ రంగురంగుల బట్టలతో వారి ముగ్గులను ప్రదర్శించడం అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీకాంత్ వార్డు సభ్యులు నరేష్ ఉమా యాకన్న క్రాంతి హరీష్ సురేష్ పరశురాములు పలువురు గ్రామ పెద్దలు రిటైర్డ్ ఉపాధ్యాయులు రవీందర్ రెడ్డి , మాజీ ఎంపీటీసీ లతా రెడ్డి ఐకెపి నిర్వాహకులు రజిత ఉమా రామచంద్రు వీరితోపాటు తుంగతుర్తి మండలంలోని లైన్స్ క్లబ్ అధ్యక్షులు పాలవరపు సంతోష్ కేదారి రాము ఓరుగంటి సుభాష్ శ్రీనివాస్ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## విజేతలకు బహుమతులు అందజేత

**చింతపల్లి,జనవరి 13,మన సాక్షి:**



చింతపల్లి మండల పరిధిలోని రోటి గడ్డ తండా గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహించిన క్రికెట్ క్రీడలు నేటితోముగిశాయి. ఈ సందర్భంగా మంగళవారం స్థానిక సర్పంచ్ నేను రాజు నాయక్ గెలుపొందిన క్రికెట్ క్రీడ విజేతలకు మెమోటో, నగదు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా యువతను ఉద్దేశించి వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత క్రీడలు స్నేహ పూర్వకం బలపడడంతో పాటు ఐక్యతకు క్రీడలు ఎంతో దోహదపడతాయని వారు పేర్కొన్నారు. గ్రామాలలో నిర్వహించే క్రీడలతోనే ఈనాడు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి, దేశస్థాయిలో ప్రతిభ కనబరిచిన యువత రాణించబడుతున్నారన్నారు.క్రీడలతో దేశ చరిత్రలో ఎంతో పేరు ప్రతిష్టలు సాధించుకోవచ్చా అన్నారు. నేటి గ్రామీణ యువ క్రీడాకారులే దేశ స్థాయిలో వెళ్లి వారి గ్రామాలకు పేరు ప్రతిష్ట తీసుకోవడం మనమందరం చూస్తున్నామన్నారు. మీరు కూడా అలాంటి ప్రయత్నాలు కొనసాగిస్తూ ముందుకు వెళ్లాలని యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలోగ్రామ వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పెరిక సంఘం నూతన కార్యవర్గానికి సన్మానం

**సూర్యాపేట,జనవరి 13,మన సాక్షి:**



సూర్యాపేట జిల్లా పురగిరి క్షత్రియ పెరిక కుల సంఘం జిల్లా కార్యవర్గ నూతన అధ్యక్షుడు సముద్రాల రాంబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పత్తిపాక జనార్ధన్, జిల్లా యువజన అధ్యక్షుడు బుడిగం కిరణ్ కుమార్ లు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వైట్ హౌస్ లో ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డిని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి శాలువాలతో సన్మానించి అభినందనలు తెలిపారు. జిల్లా పురగిరి క్షత్రియ పెరుకకుల సంఘం నూతన అధ్యక్షుడు సముద్రాల రాంబాబు తన కార్యవర్గం తో అందరిని కలుపుకొని పోతూ సంఘ పటిష్టతకు పాటుపడాలని సూచించారు. సంఘానికి సహకారాలు ఎప్పుడు ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట పట్టణ సంఘం అధ్యక్షులు పత్తిపాక వేణూధర్, సహా అధ్యక్షులు యర్రం శెట్టి రామలింగయ్య, సంయుక్త కార్యదర్శి నట్టే కిరణ్ కుమార్, ప్రచార కార్యదర్శి దేవరగట్ల సతీష్, మార్కెట్ డైరెక్టర్ ఆర్తి కేశవులు, కుల ప్రముఖులు శ్రీరామ్ వెంకట్, మాజీ మార్కెట్ డైరెక్టర్ దాచేపల్లి భరత్, పిన్నెని శోభన్ బాబు, , పిన్నేని సందీప్, బిట్టు వీరయ్య, యర్రంశెట్టి వెంకటేశ్వర్లు, కొనకంచి శ్రీను, తొగరు రామయ్య తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాఠశాల నిర్మాణం పూర్తి చేయాలి

**- జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్**

**నల్లగొండ,జనవరి 13, మన సాక్షి:**



వచ్చే విద్యా సంవత్సరం నాటికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పనులను పూర్తి చేసి అప్పగించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన ఎస్ఎల్ బి సి వద్ద ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను తనిఖీ చేశారు. పనులు నిరంతరం కొనసాగించాలని, ఒక్క రోజు కూడా పనులు ఆగరాదని, నిర్దేశించిన సమయానికి ముందే నిర్మాణం పూర్తి చేసి అప్పగించాలని, ముఖ్యంగా వచ్చే విద్యా సంవత్సరం నాటికి అకాడమిక్ బ్లాక్ ,తరగతి గదులను పూర్తి చేసి ఇవ్వాలని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బాల ప్రసాద్ ను ఆదేశించారు. ఇందుకుగాను టైం షెడ్యూల్ ఏర్పాటు చేసుకొని నిర్దేశించిన సమయం ప్రకారం పనులు పూర్తి చేయాలని ,ప్రతి 15 రోజులకు ఒకసారి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించడం జరుగుతుందని తెలిపారు.పాఠశాల నిర్మాణ పనులు నాణ్యతగా ఉండాలని, భవనానికి బీటలు రావడం ,నాణ్యత లోపించడం వంటివి ఉండకూడదని, ఒకవేళ అలాంటివి జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని, నిర్మాణాలు పూర్తయినట్లుగా నిధులు సైతం విడుదల చేస్తున్నదని, అందువల్ల ఈ విషయంపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి నిర్మాణ పనులు వేగవంతం చేయాలన్నారు. నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు సంబంధించి కాంపౌండ్ వాల్ తోపాటు, పాఠశాలకు సంబంధించిన స్థలం మొత్తం భద్రతగా ఉండేలా చూసుకోవాలని ఈ ఈ ని ఆదేశించారు. మునుగోడు పాఠశాల నిర్మాణ పనులను సైతం ఇదేవిధంగా వేగవంతంగా పూర్తిచేయాలన్నారు. తక్కిన నియోజకవర్గాలలో చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సియల్ పాఠశాల పనులకు సంబంధించిన స్థలాలను వెంటనే పొజిషన్లోకి తీసుకోవాలని ఆయన ఆదేశించారు.ఈ ఈ బాల ప్రసాద్ నల్గొండ యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల వివరాలను జిల్లా కలెక్టర్ కు మ్యాప్ ద్వారా పాఠశాల బ్లాక్ లు, డార్మెటరీ, తరగతి గదులు, ప్రిన్సిపల్, సిబ్బంది క్వార్టర్స్ తదితర అన్ని వివరాలను తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి , నల్గొండ తహసిల్దార్ పరశురాం, ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు ఉన్నారు.

## డిండి ఎత్తిపోతల పనులు త్వరితగతిన పూర్తి చేయాలి: జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**నల్లగొండ, జనవరి 13,మన సాక్షి.**





డిండి ఎత్తిపోతుల పథకం కింద భూసేకరణ, పునరావాస సమస్యలను అధిగమించి పనులు త్వరితగతిన పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, గుండ్లపల్లి (డిండి) మండలం డిండి సమీపంలోని మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టు డిండి రిజర్వాయర్ ను సందర్శించారు. అనంతరం డిండిలోని ఇరిగేషన్ శాఖ అతిథి గృహంలో ఇంజనీరింగ్ అధికారులతో నిర్మాణంలో ఉన్న డిండి ఎత్తిపోతల పథకం పై సమీక్ష నిర్వహించారు. ఇంజనీరింగ్ అధికారుల ద్వారా డిండి లిఫ్ట్ ఇరిగేషన్ వివరాలను అడగ్గా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రాములు, ఎలమందయ్య, యాదన్ కుమార్ లు డిండి లిఫ్ట్ ఇరిగేషన్ వివరాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేస్తూ మూడు లక్షల 41 వేల ఎకరాలకు సాగునీరు అందించే డిండి ఎత్తిపోతల పథకం పనులను 6190 కోట్ల రూపాయలతో చేపట్టడం జరిగిందని, భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ తదితర పనులకు ఇప్పటివరకు 4450 కోట్ల రూపాయల చెల్లింపులు సైతం పూర్తయినట్లు తెలిపారు.హెడ్ వర్క్ కు సంబంధించి ప్రభుత్వం ఇటీవలే నిర్ణయం తీసుకున్నందున పనులు ఊపందుకున్నాయని, 7 ప్యాకేజీలలో ఈ ప్రాజెక్టు పనులు జరుగుతున్నట్లు తెలిపారు. ప్రాజక్ట్ పనులలో భాగంగా అక్కడక్కడ భూ సేకరణ సమస్యలు, ఆర్ అండ్ ఆర్ సమస్యలు ఉన్నట్లు కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఇందుకు జిల్లా కలెక్టర్ స్పందిస్తూ భూసేకరణ చెల్లింపులు, పెండింగ్ ఆర్ అండ్ ఆర్ సమస్యలన్నింటిని తనకు సమర్పించాలని ఆదేశించారు. అవార్డు జారీ చేసినప్పటికీ ఇంకా ఎక్కడైనా చెల్లింపులు జరగని చోట త్వరగా పూర్తిచేయాలన్నారు. అలాగే భవిష్యత్తు భూసేకరణ, ఆర్ అండ్ ఆర్ చెల్లింపులపై కూడా పూర్తి వివరాలు సమర్పించాల్సిందిగా ఆయన ఆదేశించార.దేవరకొండ ఆర్ డివో రమణారెడ్డి , ఇంజనీరింగ్ అధికారులు, తదితరులు హాజరయ్యారు.

## న్యాయపోరాటం పై విమర్శలు హాస్యాస్పదం..!

**చింతపల్లి,జనవరి 13,మన సాక్షి:**



పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టు విషయంలో సుప్రీంకోర్టులో జరుగుతున్న న్యాయ ప్రక్రియపై బీఆర్ఎస్ నాయకులు హరీష్ రావు, జగదీష్ రెడ్డి చేస్తున్న విమర్శలు వారి అజ్ఞానానికి పరాకాష్ట అని టీపీసీసీ లీగల్ సెల్ కన్వీనర్ సత్యనారాయణ గుండ్లపల్లి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మంగళవారం చింతపల్లిలో జరిగిన పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ .. పదేళ్లు అధికారంలో ఉండి ఏపీ అక్రమ ప్రాజెక్టులకు వంతపాడిన వారు, నేడు నీతులు చెప్పడం దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని మండిపడ్డారు.అసలు ఉల్లంఘన మీది కాదా హరీష్ రావు .. పదేళ్లు నీటి పారుదల శాఖ మంత్రిగా ఉండి ఏపీ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలను అక్రమంగా నిర్మిస్తుంటే కళ్లు అప్పగించి చూసింది మీరు కాదా అప్పుడు లేని పౌరుషం ఇప్పుడెందుకు వస్తోంది.కోర్టు సూచనల మేరకు కేసును మరింత పటిష్టం చేయడానికి 'సివిల్ సూట్ల వేస్తుంటే, దాన్ని లొంగుబాటుఅని ముద్రవేయడం మీ దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం" అని సత్యనారాయణ ఎద్దేవా చేశారు.

## ప్రాజెక్టు కింద సేకరించిన భూమి చెల్లింపుల వివరాలు అందజేయాలి

**నల్లగొండ, జనవరి 13, మన సాక్షి:**



బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు కింద ఇప్పటి వరకు సేకరించిన భూమి, చెల్లింపులు, పెండింగ్ భూసేకరణ, తదితర వివరాలన్నింటిని వెంటనే సమర్పించాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ప్రాజెక్ట్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, నార్కెట్ పల్లి మండలం, బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ , పంపు హౌస్ లను పరిశీలించారు. ముందుగా బ్రాహ్మణ వెల్లేముల రిజర్వాయర్ చేరుకున్న జిల్లా కలెక్టర్ బ్రాహ్మణ వెల్లెముల ప్రాజెక్టు ద్వారా అందిస్తున్న సాగునీరు,ఇప్పటివరకు అయిన పనులు, పెండింగ్ భూ సేకరణ,ఇప్పటివరకు భూసేకరణకు చేసిన చెల్లింపులు, తదితర వివరాలను అడిగి తెలుసుకున్.ఈ సందర్భంగా ప్రాజక్ట్ పర్యవేక్షక ఇంజనీర్ బద్రు ప్రాజెక్టు వివరాలను జిల్లా కలెక్టర్ కు తెలియజేశారు.అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ చేసిన భూసేకరణ పనులు, వాటికి చేసిన చెల్లింపులు, ప్రాధాన్యత క్రమంలో చెల్లించాల్సిన చెల్లింపులు, నిధులు, పెండింగ్ వివరాలన్నింటిని వెంటనే తనకు సమర్పించాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్ పంపు హౌస్ ను పరిశీలించి వివరాలను కనుక్కున్నారు.రెవెన్యూ ఆదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ , ఆర్డిఓ వై. అశోక్ రెడ్డి ,బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ సతీష్ చంద్ర, డిఇ లు పిచ్చయ్య, మారం శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

## క్రీడాకారుల ప్రతిభను ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చేందుకు సీఎం కప్..!

### జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**సూర్యాపేట,జనవరి 13,మన సాక్షి:**



గ్రామీణ ప్రాంతాలలో ఉన్న క్రీడకారుల యొక్క ప్రతిభను వెలికితీసి పల్లె నుండి ప్రపంచ స్థాయి గుర్తింపు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ 2025 క్రీడా పోటీలను నిర్వహిస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.సూర్యాపేట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా యువజన సర్వీస్ లు, క్రీడా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన సీఎం కప్ ర్యాలీకి జిల్లా ఎస్పీ నరసింహతో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హాజరై క్రీడ టార్చ్ వెలిగించి జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు.ఈ ర్యాలీ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుండి సంతోష్ బాబు చౌరస్తా మీదుగా సద్దల చెరువు వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కలెక్టర్ మాట్లాడుతూ ఈ పోటీల ప్రధాన ఉద్దేశ్యం గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయి వరకు క్రీడాకారులకు అవకాశాలు కల్పించడమమేనని తెలిపారు.సి ఎం కప్ --2025 పోటీలు 44 క్రీడలలో సబ్ జూనియర్, జూనియర్, సీనియర్ కేటగిరిలలో నిర్వహించడం జరుగుతుందని గ్రామ స్థాయి లో జనవరి 17 నుండి 22 వరకు, మండల స్థాయి లో జనవరి 28 నుండి 31 వరకు, నియోజకవర్గ స్థాయి లో ఫిబ్రవరి 3 నుండి 7 వరకు,జిల్లా స్థాయి లో ఫిబ్రవరి 10 నుండి 14 వరకు అలాగే రాష్ట్ర స్థాయిల్లో ఫిబ్రవరి 19 నుండి 26 వరకు నిర్వహించబడతాయని సీఎం కప్ క్రీడా పోటీలపై జిల్లా యువజన సర్వీసులు, క్రీడ లు,విద్యాశాఖ, మున్సిపల్ శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు సమన్వయం చేసుకుంటూ గ్రామాలలో యువతకు అవగాహన కల్పించి అత్యధికంగా పాల్గొని క్రీడాకారులు వారి యొక్క ప్రతిభను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఎస్పి కే.నరసింహ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత క్రీడల యొక్క ప్రతిభను రాష్ట్ర, జాతీయ, ఇంటర్నేషనల్ స్థాయిలో గుర్తింపు తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సీఎం కప్ పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. ఆటలు ఆడటం ద్వారా శారీరకంగా, మానసికంగా దృఢత్వం పొందవచ్చని అన్నారు.యువత చదువుతోపాటు ఆటలు, పాటలు, సంస్కృతిక కార్యక్రమాలలో లాంటి ఆసక్తి ఉన్న రంగాలలో రాణించాలని తల్లిదండ్రులు కుడా పిల్లలను వారికి ఆసక్తి ఉన్న రంగాలలో ప్రోత్సహించాలని సూచించారు. సీఎం కప్ క్రీడా పోటీలలో యువత పాల్గొని బహుమతులు పొంది సూర్యాపేట జిల్లాకు మంచి పేరు తీసుకొని రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డి వై ఎస్ ఓ వెంకటరెడ్డి,డిఎస్పి ప్రసన్నకుమార్, డిఎల్పిఓ నారాయణరెడ్డి, తహసిల్దార్ కృష్ణయ్య,ఎంపీడీవో బాలకృష్ణ, ఎం ఈ ఓ శ్రీనివాస్, వ్యాయామ ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్



**నడిగూడెం,జనవరి 13,మన సాక్షి:**

ఈ నెల 12 నుండి 17వ తేదీ వరకు గ్రామాల్లో చేపడుతున్న శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో భాగంగా రెండో రోజు కార్యక్రమంలో భాగంగా నడిగూడెం గ్రామంలో చెత్త కుప్పలు ఎత్తి, వీధులను శుభ్రపరిచి, వీధుల వెంట పెరిగిన కంప చెట్లను తొలగించినట్లు నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజ్, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, దున్నా లింగయ్య,పోలేబోయిన విజయ నాగరాజ్,నాగవరపు సరస్వతి రాము, గుండు మహీందర్ ప్రసాద్, కాసాని మాదవి గోపినాథ్, షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేపూరి సుధీర్,పల్లపు శ్రీనివాస్,కత్తి విజయ్,ఎలుగూరి సతీష్, సాజిద్ జానీ, పల్లపు గోపాల్, గ్రామస్తులు తంగెళ్ల లింగయ్య రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అందజేత

**గరిడేపల్లి,జనవరి 13,మన సాక్షి:**



గ్రామంలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు గీత మార్గంలో సంక్రాంతి పండుగ పురస్కరించుకొని మహిళలకు ముగ్గుల పోటీలు మంగళవారం ఉపసర్పంచ్ చింతలూరి వీరస్వామి మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ శాంతిమియా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గెలిచిన విజేతలకు బహుమతులు అందించారుఈ సందర్భంగా ఉప సర్పంచ్ మాట్లాడుతూ మహిళల ఆలోచనలకు వారి రంగవల్లులే ప్రతిబింబాలుగా నిలుస్తాయని అన్నారు సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళల్లో నైపుణ్యతతో సంస్కృతి సాంప్రదాయాలకు అర్థం పడతాయని అన్నారు తెలంగాణ రాష్ట్రంలోని అత్యంత సంస్కృతిలో పండగల ప్రాధాన్యత తగ్గిపోతుందని నేటి యువత సంస్కృతిక సాంప్రదాయాలకు ముందుకు తీసుకువెళ్లాలని ఆయన కోరారు పండుగని గ్రామంలోని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ముత్తినేని హరిబాబు గూడెం వెంకటేశ్వర్లు బండారు సైదులు గుండు పూలమ్మ కాంగ్రెస్ పార్టీ నాయకులు కీత పెద్దమట్టయ్య గీత సోమయ్య ముత్తినేని సుబ్బయ్య బోలెపల్లి సైదులు పలు నాయకులు తదితరులు పాల్గొన్నారు

## లోకపల్లి తిమ్మప్ప (శ్రీ బాలాజీ స్వామి) అభిషేకం కోసం

### గుట్ట పై జలసిరి...భక్తుల ఆనందం

### డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి భగీరథ ప్రయత్నం

**నారాయణపేట టౌన్, జనవరి 13, మన సాక్షి:**



నారాయణపేట మండలం ఎక్లస్ పూర్ తిమ్మప్ప (బాలాజీ వెంకటేశ్వర స్వామి),నీ పవిత్ర జలాలతో అభిషేకించాలన్న తలంపుతో భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అపర భగీరథ ప్రయత్నం చేశారు. లోకపల్లి తిమ్మప్ప స్వామి వెలసినప్పటి నుంచి గుట్టపై నీటి వసతి లేదు.గుట్ట పైకి భక్తుల సౌకర్యం కోసం కింది నుంచి పైప్ లైన్ ద్వారా నీటి సరఫరా చేస్తున్నారు.అయితే ఇటీవల తిమ్మప్ప స్వామి నీ దర్శించుకున్న రాజ్ కుమార్ రెడ్డి ఎలాగైనా గుట్టపై నిటి వసతి కల్పించాలని గట్టి నిర్ణయం తీసుకున్నారు.నిర్ణయం తీసుకున్న వెంటనే గత సంవత్సరం రెండు బోర్లు డ్రిల్లింగ్ చేయించారు. కానీ చుక్క నీరు పడలేదు.అయిన అపర భగీరథునిలా ఈ నెల 12న ఏకంగా తిమ్మప్ప స్వామి గుట్టపైనే బోరు డ్రిల్లింగ్ చేయించారు. 2 లక్షలతో 505 ఫీట్ల లోతుకు డ్రిల్లింగ్ చేయించారు. రాత్రి వరకు డ్రిల్లింగ్ చేయడంతో భగీరథ ప్రయత్నం ఫలించి పుష్క లంగా నీరు రావడంతో స్వామి వారీ అభిషేకం తో పాటు భక్తులకు నీటి వసతి కల్పించారు.తన భగీరథ ప్రయత్నం ఫలించడంతో డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి ఆనందం వ్యక్తం చేశారు.కాగా కొండ పైన నీరు లభ్యత కావడంతో ఆలయ అర్చకులు, గ్రామస్థులు,భక్తులు పరవశం చెందుతూ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.వచ్చే నెలలో తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలు ఉండడంతో నీటి ఇబ్బంది తీరిందని భక్తులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కార్యక్రమంలో మాణిక్ శాస్త్రి ఆలయ పూజారి, ఫౌండేషన్ సభ్యులు, గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, ఏం సంతోష్, మన్నె గోపాల్,రాజప్ప గౌడ్ నందకుమార్, నరసింహనాయుడు, కృష్ణ యాదవ్,వెంకట్రావు, చేమకూర నగేష్, నాగురావు, గ్రామస్తులు పాల్గొన్నారు .

## గ్రామీణ క్రీడాకారులను గుర్తించటమే సీఎం కప్ లక్ష్యం

**నడిగూడెం జనవరి 13,మన సాక్షి:**



గ్రామీణ ప్రాంతంలో ఉన్న క్రీడాకారులను గుర్తించేందుకు సీఎం కప్ క్రీడలు ఉపయోగపడతాయని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ తెలిపారు.మంగళవారం నడిగూడెం మండల కేంద్రంలో ఎంపీడీవో మల్సూర్ నాయక్ అధ్యక్షతన సీఎం కప్ 2025 రెండో ఎడిషన్ లో భాగంగా క్రీడలను విజయవంతం చేయాలని నిర్వహించిన టార్చ్ ర్యాలీలో పాల్గొని మాట్లాడుతూ అన్నారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం క్రీడా రంగాలకు అధిక నిధులు కేటాయిస్తూ మండల,డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయిలలో క్రీడాకారుల నైపుణ్యాన్ని గుర్తించేందుకు సీఎం కప్ క్రీడలు ఉపయోగపడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో యస్ఐ జి అజయ్ కుమార్, ఎంపీఓ విజయ్ కుమారి, రెవెన్యూ ఇన్స్పెక్టర్ గోపాలరావు, నడిగూడెం పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి,ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు దున్నా శ్రీకాంత్, దున్నా లింగయ్య, పోలేబోయిన విజయ నాగరాజు, నాగవరపు సరస్వతి రాము, గుండు మహేందర్ ప్రసాద్, కాసాని మాధవి గోపీనాథ్, షేక్ నాజియా రియాజ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గుండు శ్రీనివాస్,వేపూరి సుదీర్, పల్లపు శ్రీనివాస్ పాతకోట్ల రాము, షేక్ మౌలాన, శ్రీరాముల శ్రీను, కత్తి విజయ్,ఎలుగూరి సతీష్, వివిధ గ్రామాల జిపిఓలు, పంచాయతీ కార్యదర్శులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## భీంగల్ లో అక్రమ కట్టడాల తొలగింపు..!



**భీంగల్, జనవరి 13,మన సాక్షి:**

భీంగల్ లో నిబంధనలకు విరుద్ధంగా చేపట్టిన అక్రమ కట్టడాలపై మున్సిపల్ అధికారులు మంగళవారం ఉక్కుపాదం మోపారు. అనుమతి లేకుండా నిర్మించిన షెడ్లు, దుకాణాలను సిబ్బందితో కలిసి తొలగించారు. పట్టణ సుందరీకరణ, రహదారి విస్తరణ పనుల్లో భాగంగానే ఈ చర్యలు చేపట్టినట్లు అధికారులు వెల్లడించారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమిస్తే సహించేది లేదని, ఇకపై అక్రమ నిర్మాణాలపై నిరంతరం నిఘా ఉంచి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గంజాయి తాగొద్దు..నరకానికి వెళ్లొద్దు..!

**పెనపహాడ్,జనవరి 13,మన సాక్షి:**



జిల్లా కలెక్టర్ సమాచార పౌర సంబంధాల అధికారుల ఆదేశాల మేరకు పెన్ పహాడ్ మండలం అనంతరం గ్రామంలో గంజాయి డ్రగ్స్ నిర్మూలన,పరిసరాల పరిశుభ్రత నివారణ గురించి గ్రామ ప్రజలకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాబృందం ద్వారా అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్. టీం లీడర్ మల్లెల లక్ష్మణ్. జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెల రాము మాట్లాడుతూ ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల పైన మరియు రోడ్డు ప్రమాదాల నివారణ పైన పరిసరాల పరిశుభ్రత పాటించాలని అన్నారు.అదేవిధంగా వాహనాలు నడుపుతున్న ప్రతి ఒక్కరు హెల్మెట్. సీటు బెల్టు వాడి పాటించి ప్రతి ఒక్కరు ప్రాణాలు కాపాడుకోవాలన్నారు. సాంస్కృతిక సారధి కళారూపాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించినారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి. సాంస్కృతిక సారధి. జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్. కళాబృందం సభ్యులు. గంట బిక్షపతి. గద్దం ఉదయ్. మాగి శంకర్. పాక ఉపేందర్. మద్దిరాల మంజుల.సిరిపంగి రాధ. కుందమల్ల నాగలక్ష్మి. ములకలపల్లి మల్లమ్మ. గ్రామపంచాయతీ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు..

# రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలి

**భీంగల్, జనవరి 13,మన సాక్షి:**




తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము, రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయంగా అరైవ్ అలైవ్ అనే ఒక వినూతన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందనీ ఇది ఉద్యమంలా సాగాలని భీంగల్ మండలం సీఐ సత్యనారాయణ, ఎస్ ఐ తిరుపతి అన్నారు. ఈ అవగాహన కార్యక్రమాలు మొదటి రోజులో భాగంగా మంగళవారం భీంగల్ మండలం బడా భీంగల్ గ్రామం లో గ్రామ అభివృద్ధి కమిటీ హాల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా భీంగల్ సీఐ సత్యనారాయణ మాట్లాడుతు ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం డ్రైవర్లకు, ప్రజలకు తెలియ జేశారు. ఈ ఆరైవ్ ఆలైవ్ అనే కార్యక్రమం కేవలం ఒక నినాదం కాకుండా అందరిలో రోడ్డు ప్రమాదాలు నివారించే ఒక ఉద్యమంలా ముందుకు సాగాలి అని అన్నారు. ప్రతి ఒక వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరాలనే వారి కుటుంబ సబ్యుల ఆశను తీర్చే కార్యక్రమం కావాలినీ రోడ్డు ప్రమాద సంఘటనలో బాధితుల బాధలను, మరణం సంభవించిన వారి కుటుంబ సభ్యుల బాధలను, స్వయంగా తెలియచేశారు . అలాంటి పరిస్థితిమరొక కుటుంబములో జరగకుండా మన అందరమూ రహదారి భద్రత నియమ నిబంధనలను పాటించవలసిన అవసరం ఉన్నదని తెలిపారు. ప్రజలకు,వాహనదారులకు డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు తప్పకుండా పాటించాలని ప్రమాణం చేస్తూ అవగాహన ప్రార్ధన నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది,ఉప సర్పంచ్ రాచకొండ శంకర్, పంచాయతీ సెక్రటరీ రజిత, వీడీసీ అధ్యక్షులు మోర్తాడ్ లింబాద్రి, ఉపాధ్యక్షులు ప్రకాష్, యువకులు మహిళలు పాల్గొన్నారు..

# క్రీడాకారులకు భోజనం ఏర్పాటు చేయటం అభినందనీయం

**నడిగూడెం,జనవరి 13,మన సాక్షి:**



నడిగూడెం మండల కేంద్రంలో సంక్రాంతి పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో ఏర్పాటు చేసిన వాలీబాల్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు నిర్వాహకులు వైవిఆర్ యువసేన ఆధ్వర్యంలో క్రీడాకారులకు భోజనం ఏర్పాటు చేయటం అభినందనీయమని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్న శ్రీనివాస్ అన్నారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో క్రీడాకారులకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించిన అనంతరం మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో వైవిఆర్ ఫౌండేషన్ సభ్యులు ఎలుగూరి కిరణ్, ఏలుగూరి సతీష్, ఎలుగురి ఉపేందర్, కాసాని శీను, పల్లపు గోపాల్, ఎలుగూరి గోపి, వీరాచారి, గుంజ ఎల్లయ్య, ఉప సర్పంచ్ ఎలుగూరి నాగరాజు, వార్డు సభ్యులు గుండు మహీంద్రా ప్రసాద్, కాసాని గోపీనాథ్, నాగవరపు రామ, పీడీలు పాతకోట్ల ప్రకాష్, పల్లపు నాగేశ్వరరావు, పాతకోట్ల నాగరాజు మరియు క్రీడాకారులు పాల్గొన్నారు

# గృహ జ్యోతి వినియోగదారులకు గ్రీటింగ్ కార్డులు

**కొడంగల్ జనవరి 13,మన సాక్షి:**



ప్రజా ప్రభుత్వ పాలనలో కొనసాగుతున్న గృహ జ్యోతి విద్యుత్ వినియోగదారులకు ప్రభుత్వ సందేశ గ్రీటింగ్ కార్డులను దౌల్తాబాద్ మండలం పరిధిలో గల దేవరపసల్వాద్ లో విద్యుత్ అధికారులు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ కూర రాజు మాట్లాడుతూ, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ వినియోగదారుడు, వ్యవసాయానికి అందజేస్తున్న ఉచిత విద్యుత్ వినియోగదారుల ఇంటింటికి వెళ్లి రాష్ట్ర డిప్యూటీ సీఎం ,విద్యుత్ శాఖ మంత్రి అయిన బట్టి విక్రమార్క లెటర్ ప్యాడ్ పై సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ లేఖను విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది అందజేశారు . మండలంలోని లక్షమంది వినియోగదారులు ప్రభుత్వం ద్వారా ఉచిత విద్యుత్ పొందుతున్నారని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కూర రాజు, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కూర వెంకట్రాములు,లైన్మెన్ ఆంజనేయులు, శామప్ప, చెన్నప్ప, మైనుద్దీన్, మాల గోవిందు, కుమ్మరి భీములు , మైపాల్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శన

**గోదావరిఖని జనవరి 13,మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్ర ఎన్నికల సంఘం జారీ చేసిన నోటిఫికేషన్ లో పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం మంగళ వారం రామగుండం నగర పాలక సంస్థ ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా మంగళవారం ప్రచురించారు. అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , కమిషనర్ జె, అరుణ శ్రీ రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితా ప్రదర్శించారు. ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాకు సంబంధించి సలహాలు, సూచనలు ఈ నెల 14,15 తేదీలలో నగరపాలక సంస్థ కార్యాలయంలో లిఖితపూర్వకంగా సమర్పించవచ్చని ఆమె తెలిపారు. ఈ సంధర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ మారుతి ప్రసాద్ , సెక్రెటరీ ఉమా మహేశ్వర్ రావు , అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు , ఎ సి పి. శ్రీ హరి , టి పి ఎస్ . నవీన్ , సూపరింటెండెంట్ పబ్బాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మేడారం జాతరకు జాతీయ హెూదా కల్పించాలి

**గోదావరిఖని టౌన్,జనవరి 13,మన సాక్షి:**



మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు జాతీయ హెూదా కల్పించాలని టీఆర్ఎస్ డి పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ కేంద్ర ప్రభుత్వం ను ఒక ప్రకటన లో డిమాండ్ చశారు.ఆసియా ఖండం లోనే అతిపెద్ద గిరిజన జాతర కోట్లాది మంది భక్తుల కొంగు బంగారం ఐన మేడారం సమ్మక్క సారలమ్మ జాతర రెండు సంవత్సరాలకు ఒక సారి జరిగే ఈ జాతరకు దేశ నలుమూలలనుండి కోట్లాది మంది భక్తులు హాజరవు తారని తెలిపారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరను కేంద్ర ప్రభుత్వం. జాతీయ హెూదా ను కల్పించకుండా ఆదివాసీ గిరిజన జాతరను కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దురదృష్ట కరమని పేర్కొన్నారు. సమ్మక్క సారలమ్మ జాతర ను జాతీయ పండుగగా గుర్తించాలని తెలంగాణ రక్షణ సమితి డెమొక్రటిక్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఈదునూరి నర్సింగ్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఆరకోర నిధులు కేటాయించి నప్పటికీ జాతరకు వచ్చే కోట్లాదిమంది భక్తులకు సరైన మౌలిక సదుపాయాలు త్రాగునీరు, వసతులు సరిగా లేక భక్తులు ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కోవాల్సి వస్తుందని తెలిపారు. రాష్ట్ర పండుగ గా గుర్తించి రెండు దశాబ్దాలు గా గడిచిపోతున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వం జాతీయ పండుగగా గుర్తించ లేక పోవడం దురదృష్టకరమని అన్నారు.ఈ నెల జాతర ప్రారంభం అయ్యే లోపు ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం సమ్మక్క సారలమ్మ జాతరను జాతీయ పండుగ గా గుర్తించాలని డిమాండ్ చేశారు.

# సైబరాబాద్‌లో అరైవ్ అలైవ్‌ క్యాంపెయిన్..!

**శేరిలింగంపల్లి,జనవరి 13,మన సాక్షి:**

తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన “అరైవ్ అలైవ రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్ ను ఈరోజు సైబరాబాద్ పోలీస్ కమీషనరేట్ లోని అన్ని లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ల పరిధిలో నిర్వహించారు.ఈ క్యాంపెయిన్ జనవరి 13 నుంచి 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగనుంది. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం.మాదాపూర్ లోని మైండ్‌స్పేస్ లో నిర్వహించిన కార్యక్రమంలో మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ.. మీరు సురక్షితంగా ఇంటికి చేరితే మీ కుటుంబం సంతోషంగా ఉంటుందని, అదే అరైవ్ అలైవ్ ముఖ్య ఉద్దేశమని గుర్తు చేశారు. ఎక్కువగా మానవ తప్పిదాల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ సైడ్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్ల అనేక కుటుంబాలు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు.ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ను ధరించడం, వేగ పరిమితులను పాటించడం వంటి ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు.

# బీసీలను మార్కెట్ కమిటీ చైర్మన్ గా నియమించాలి..!

**మిర్యాలగూడ, జనవరి 13, మన సాక్షి:**

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇంతవరకు మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ఎవరిని నియమించకపోవడంలో ఆంతర్యమేమిటని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ కాంగ్రెస్ పార్టీ పెద్దలను ప్రశ్నించారు. మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ జనరల్ మహిళ గా రిజర్వ్ అయిందని జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా ప్రకటించాలని దీనికోసం కాంగ్రెస్ పార్టీలో ఉన్న బీసీలు పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీపై ఒత్తిడి తెచ్చి తిరుగుబాటు చేయాలని లింగం గౌడ్ పిలుపునిచ్చారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ బీసీలను వాడుకోవడం ఆ తర్వాత పక్కన పెట్టడం సర్వసాధారణమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు. మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గా బీసీ మహిళలు అర్హులు కారా అని ప్రశ్నిస్తున్నాం. బీసీలను విస్మరించే పార్టీలకు వచ్చే ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్తామని హెచ్చరిస్తున్నాం.

# ఘనంగా నగర సంకీర్తన కార్యక్రమం



**కుల్కచర్ల, జనవరి 13, మన సాక్షి :**

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో హైదరాబాద్ ఇస్కాన్ టెంపుల్ హరే రామ హరే కృష్ణ బృందం వారి ఆధ్వర్యంలో అంతారం గ్రామ పెద్దల సహకారంతో పెద్ద అంతారం హనుమాన్ టెంపుల్ నుండి అంతారం మెయిన్ గేట్ దగ్గర వరకు మంగళ వాయిద్యాలతో హరే రామ హరే రామ రామ రామ హరే హరే హరే కృష్ణ హరే కృష్ణ కృష్ణ కృష్ణ హరే హరే అంటూ పురుషులు మహిళలు చిన్న పెద్ద తేడా లేకుండా నగర సంకీర్తన కార్యక్రమంలో భజన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... చీకటికి వెలుతురు ఎంత ముఖ్యమో? మానవ మనుగడకు భక్తి అంత ముఖ్యమని అన్నారు. చీకటి తొలగించేందుకు వెలుతురు ఎంత ముఖ్యమో? మానవ జీవితం మోక్షానికి గురువు అంత ముఖ్యమని పేర్కొన్నారు. గురువు అనే రెండు అక్షరాల పదం త్రిమూర్తుల సమానమని పోల్చబడింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్,గ్రామ పెద్దలు, శివ స్వాములు, భక్త బృందం, గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి చేరికలు

**మహబూబాబాద్ జిల్లా,జనవరి 13, మన సాక్షి:**



మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా యూత్ కార్యదర్శి,కురవి మండలంలోని,బళీచరాయి తండా గ్రామానికి చెందిన, వాంకడోత్ శ్యామ్ కుమార్ మంగళవారం రోజున మాజీ ఎంపీ,జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత సమక్షంలో బిఆర్ఎస్ క్యాంప్ కార్యాలయంలో, బిఆర్ఎస్ లో చేరడం జరిగింది, వారికి మాలోత్ కవిత పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. శ్యామ్ కుమార్ తోపాటు యూత్ కాంగ్రెస్ నాయకులు బాదావత్ సైదులు, లూనావత్ గణేష్, బానోత్ అరవింద్, ప్రమోద్ బిఆర్ఎస్ పార్టీలోకి చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ రాష్ట్ర నాయకులు గూగులోతు రవి నాయక్,కొత్తూరు( జి) మాజీ ఎంపీటీసీ భూక్య వీరు నాయక్, మాజీ సర్పంచ్ లూనావత్ శరత్, నాయకులు లూనావత్ శంకర్, తీగల నవీన్, చిన్నగూడూరు మండల సోషల్ మీడియా అధ్యక్షులు బాధావత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# ద్విచక్ర వాహనాలు ఢీకొని ఇద్దరికీ గాయాలు..!

**భీంగల్, జనవరి 13,మన సాక్షి:**



పట్టణంలోని వేల్పూర్ ఎక్స్ రొడ్డు వద్ద జరిగిన రొడ్డు ప్రమాదంలో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయ్యాయి. రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా వచ్చి డీ కొన్నాయి. ఈ ప్రమాదం లో ఎర్గట్ల మండలం తాళ్ళ రాంపూర్ కు చెందిన గంగారాం (55), ఎల్లయ్య( 40)అనే ఇద్దరికీ గాయాలు అయ్యాయి. వీరిని చికిత్స నిమిత్తం 108 లో ఆసుపత్రి కి తరలించారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఈఎంటీ త్రిషాల, పైలట్ తిరుపతి గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందించి ఆసుపత్రి కి చేర్చారు.

# యోగాబృందం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



**భీంగల్, జనవరి 13,మన సాక్షి:**

యోగా బృందం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. సంక్రాంతి పండుగ ను పురస్కరించుకొని యోగ బృందం ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక సరస్వతి విద్యామందిర్ స్కూల్ ఆవరణలో ముగ్గుల పోటీలు ఏర్పాటు చేశారు. ఈ పోటీల్లో సుమారు 35 మంది మహిళలు, యువతులు పాల్గొన్నారు. ఈ ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి కట్ట లాస్య, ద్వితీయ బహుమతి జవ్వాజి ప్రజ్ఞ, తృతీయ బహుమతి రింశా గెలుపొందారు. విజేతలకు రిటైర్డ్ డీఎండీహెచ్వో ప్రముఖ వైద్యులు బసంత్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమం లో యోగ బృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జీఓ 252 సవరణకు రంగం సిద్ధం..!

**నారాయణపేట టౌన్, జనవరి 14, మన సాక్షి :**




రాష్ట్రంలో అర్హులైన ప్రతి జర్నలిస్టుకు తప్పనిసరిగా అక్రిడేషన్ కార్డులు జారీ చేసే దిశగా ప్రభుత్వం కీలక అడుగులు వేస్తోందని టియూడబ్ల్యూజె (ఐజెయూ) రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ వెల్లడించారు. టియూడబ్ల్యూజె చేపట్టిన నిరంతర పోరాటాల ఫలితంగానే జీఓ 252కు సవరణ ప్రక్రియ మొదలైందని, త్వరలోనే కొత్త జీఓ విడుదల కానుందని స్పష్టం చేశారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టియూడబ్ల్యూజె ఎ పార్టీకి వత్తాసు పలికే సంస్థ కాదని, అధికార పక్షం అసలే కాదని, పూర్తిగా జర్నలిస్టుల పక్షమే తమ అజెండా అని స్పష్టం చేశారు. జర్నలిస్టుల హక్కులు, గౌరవం, సంక్షేమం కోసమే యూనియన్ పోరాటాలు సాగిస్తోందన్నారు. ప్రస్తుతం అమల్లో ఉన్న జీఓ 252కు త్వరలో సవరణ చేసి అక్రిడేషన్ విధానంలో మరింత పారదర్శకత తీసుకురానున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో నారాయణపేట టియూడబ్ల్యూజె (ఐజెయూ) అధ్యక్షులు కె. నారాయణరెడ్డి, మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షుడు నాగరాజు గౌడ్, ఉపాధ్యక్షులు ఐలమోని శేఖర్, నేషనల్ కౌన్సిల్ సభ్యులు నక్క శ్రీనివాస్, డిజిటల్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘు గణప, ఎడ్యుకేషన్ కన్వీనర్ రాజేష్, హెల్త్ కన్వీనర్ సంజీవ్ ప్రకాష్, ప్రచార కార్యదర్శి సులిగేం సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలో నల్గొండ డిసిసి అధ్యక్షులు



**చౌటుప్పల్,జనవరి13,మన సాక్షి:**

చౌటుప్పల్ మండలం కేంద్రంలో లింగవారిగూడెం శుభం గార్డెన్ లో టీపిసిసి రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ రజాక్ మేన మామ కుమారుడు భువనగిరి ఫేరోజ్ భాయ్ వివాహ (వలీమా) వేడుకలో నల్గొండ డిసిసి అధ్యక్షులు పున్నా కైలాష్ నేత హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు షేక్ కైసర్, జనగాం గ్రామ సర్పంచ్ లోడే రఘు, చౌటుప్పల్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్ బాబా షరీఫ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చోటే బాబా, ఉమ్మడి నల్లగొండ జిల్లా సేవాదళ్ మాజీ సెక్రటరీ మహ్మద్ జానీ,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ జిల్లా నాయకులు మహ్మద్ కాలేక్, గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం రవి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్ర లక్ష్మయ్య, గడ్డం యాదగిరి,సిపిఐ జిల్లా నాయకులు బైకానీ శ్రీనివాస్ యాదవ్,వార్డు సభ్యులు మంచాల ఏసు,కాంగ్రెస్ నాయకులు శనిగల సైదులు,మంచాల దశరథ,తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో కట్టుదిట్టమైన భద్రత..!




**కరీంనగర్ జనవరి 13,మన సాక్షి:**

కమీషనరేట్ ప్రజల రక్షణ, శాంతిభద్రతలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా కరీంనగర్ పోలీసులు భద్రతా చర్యలను మరింత కట్టుదిట్టం చేశామని కరీంనగర్ పోలీసు కమీషనర్ గౌష్ ఆలం తెలిపారు. ?దీనిలో భాగంగా, నగరంలోని రద్దీ ప్రాంతాలలో పోలీసులు విస్తృతస్థాయిలో, పోలీసు జగిలాలతో తనిఖీలు, ప్రధాన కూడళ్ళలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాలను అరికట్టడానికి, అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువుల కదలికలను గుర్తించడానికి ఈ తనిఖీలు ఉపయోగపడతాయని సీపీ తెలిపారు. ఈ భద్రతా చర్యలకు వాహనదారులు, ప్రజలు సహకరించాలని కరీంనగర్ పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే డయల్ 100 లేదా పోలీసు కంట్రోల్ రూమ్ మొబైల్ నంబర్ 8712670744 అబశ్రీశ్రీకు తెలియజేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో పోలీసు కమీషనరేట్ కి చెందిన పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## అవగాహన సదస్సు



**కొడంగల్,జనవరి 13,మన సాక్షి:**

కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండలం పరిధిలో గల తిరుమలాపూర్ గ్రామంలో మంగళవారం దౌల్తాబాద్ ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ,దొంగతనాల పట్ల ప్రజలు అప్రమత్తంగ ఉండాలని ఆయన అన్నారు. అదే కాకుండా సంక్రాంతి పండుగ సందర్భంగా పిల్లలకు సెలవులు ఉండడంతో పాటు ప్రజలు తమ స్వగ్రామలకు , విహారా యాత్రలకు వెళ్లే అవకాశం ఉన్న నేపథ్యంలో ఇళ్ల లకు తాళాలు వేసి వెళ్లేవారు, తామవిలువైన వస్తువులు బంగారం, వెండి ,నగలు ఇంట్లో ఉంచరాదని ఆయన తెలిపారు. ఇంట్లో లైట్ వేసి ఇంటికి గట్టి తాళాలు వేసి పక్క ఇంటి వారికి లేదా, లోకల్ పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. మైనర్ పిల్లలకు బైక్ లు, వాహనాలు ఇవ్వరాదని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరు హెల్మెంట్ ను తప్పక ధరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ రాజ్ కుమార్, స్థానిక గ్రామ సర్పంచ్ కుంద్రు సంతోష, ఉప సర్పంచ్ కవిత, బిజెపి పార్టీ కొడంగల్ కన్వీనర్ కుంద్రు నర్సింలు, మాజీ సర్పంచ్ చందర్ నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పాండు, రాకేష్, వార్డ్ సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత కరెంటు పై ఇంటింటికి కరపత్రం పంపిణీ

**నారాయణపేట టౌన్, జనవరి 14, మన సాక్షి:**



తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ శాఖ గృహజ్యోతి పథకం ద్వారా అర్హులైన ప్రతి కుటుంబానికి 200 యూనిట్ కరెంటు బిల్లులు ప్రభుత్వమే డిస్కమ్ లకు చెల్లిస్తుందని విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క కరపత్రం లో ప్రజా సంక్షేమ ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం తీసుకున్న నిర్ణయాలు, తెలంగాణ లో ఇచ్చిన ఆరు గ్యారంటీ లో అమలవుతున్న ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రజలకు తెలిసేలా ఈ కరపత్రంలో పోటీలు పర్చారు. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి తేలిసే విధంగా వారు చెల్లిస్తున్న విద్యుత్ బిల్లుల వివరాలు ఈ కరపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా నారాయణపేట జిల్లాలో ప్రతి ఇంటికి ఈ కరపత్రం పంపిణీ లో అధికారులు నిమగ్నమయ్యారు. స్థానిక సూపరింటెండెంట్ ఇంజనీర్ నవీన్ కుమార్, డి.ఈ. నర్సంహారావు , ఏఈ. మహేష్ గౌడ్, రూరల్ ఏఈ. సాయినాథ్ రెడ్డి మిగితా సిబ్బంది ఈ కార్యక్రమంలో తలమునకలై ఉన్నారు. నూతన సంవత్సర, సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఈ పత్రం విడుదల చేశారు. గత రెండు రోజులుగా హడావుడిగా విద్యుత్ శాఖ లైన్ మెన్ లు, ఎల్.ఐ. లు, జె.ఎల్.ఎమ్ లు , స్పాట్ బిల్లర్ లు ఈ కార్యక్రమంలో తలమునకలై ఉన్నారు.

# ద్విచక్ర వాహనంపై హెల్మెట్ ధరించాలి

**తుంగతుర్తి, జనవరి 13, మన సాక్షి:**




తుంగతుర్తి మండలంలోని మెయిన్ రోడ్డు చౌరస్తాలో గ్రామ ప్రజలతో పలు పార్టీల నాయకులతో ర్యాలీతో తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ప్రయాణ సమయంలో ద్విచక్ర వాహనంపై హెల్మెట్ ధరించాలి అని తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు తెలిపారు. అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా తుంగతుర్తి పట్టణ కేంద్రంలో స్థానిక ప్రజలకు వాహనదారులకు రోడ్డు భద్రతా నియమనిబంధనలు ప్రమాదాల నివారణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహారావు మరియు తుంగతుర్తి ఏఎస్ఐ సత్య నారాయణ,పోలీస్ సిబ్బంది పాల్గొని అవగాహన కల్పించారు. వాహనదారులు ప్రయాణ సమయంలో ముందస్తు జాగ్రత్తలు పాటించాలని సూచించారు ద్విచక్ర వాహనదారులు ప్రయాణ సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ పట్ల విస్తృత అవగాహన కల్పించడం కోసం రాష్ట్ర పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమాన్ని మండల పరిధిలో విస్తృతంగా నిర్వహిస్తామని తెలిపారు.

## దేవదాయ భూములు దురాక్రమణ చేస్తే కేసులు తప్పవు

**జిల్లా దేవాదాయ అధికారి విశ్వనాథ్**

**రామసముద్రం,జనవరి 13,మన సాక్షి:**



దేవదాయ భూములు దురాక్రమణ చేస్తే కేసులు తప్పవని జిల్లా దేవదాయ శాఖ అధికారి విశ్వనాథ్ తెలిపారు.మండలంలోని కురిజల గ్రామంలో దేవదాయ శాఖకు చెందిన సర్వే నంబర్ 52/14 లో ఉన్న 1.6 ఎకరాల భూమిని ఇదే గ్రామానికి చెందిన ఓ రైతు దురాక్రమణ చేసి సాగు చేసుకుంటున్నారు.ఆ భూమిని తమ స్వాధీనం చేయాలని దేవదాయ శాఖ అధికారులు గత కొన్ని నెలలుగా కోరుతున్న ఆ రైతు భూమిని స్వాధీనం చేయకపోవడంతో దేవదాయ శాఖ అధికారులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు ఉత్తర్వుల మేరకు మంగళవారం దేవదాయ శాఖ అధికారులు భూమినీ స్వాధీనం చేసుకుని ఈ భూమిని వార్షిక లీజు కింది ఇదే గ్రామానికి చెందిన ఓ రైతుకు అప్పగించారు. ఈ సందర్భంగా విశ్వనాథ్ మాట్లాడుతూ మండలంలో మరికొన్ని దేవదాయ భూములు అన్యాక్రాంతం అయ్యాయని ఫిర్యాదులు ఉన్నాయని త్వరలోనే వాటిని పరిశీలించి చట్టపరంగా తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ అధికారులు రమణ, శశికుమార్,బాల అంకన్న, రాజశేఖర్,ఎస్సై ఉమా మహేశ్వర్ రెడ్డి, నిమ్మనపల్లె ఏఎస్సై జలాని, పోలీసు సిబ్బంది,రెవిన్యూ సిబ్బంది ,గ్రామస్తులు నాగరాజ, మునివెంకట స్వామి, స్టోర్ రెడ్డెప్ప తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు..!



**వేములపల్లి, జనవరి 13, మన సాక్షి:**

నల్లగొండ జిల్లా వేములపల్లి మండలంలోని రావులపెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బుధవారం అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించనున్నారు.ఈ మేరకు మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో కరపత్రాన్ని ఆవిష్కరించారు.ప్రథమ బహుమతి రూ:10116, ద్వితీయ బహుమతి రూ:7116, తృతీయ బహుమతి రూ:5116, చతుర్ధ బహుమతి రూ:3116, పంచమ బహుమతి రూ:1116 రూపాయలతో బహుమతులు ఇవ్వనున్నట్లు చెప్పారు. అనంతరం మహిళా కోలాటం ప్రదర్శనలు జరగనున్నట్టు తెలిపారు.కావున గ్రామ మహిళలు, చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సందరబోయిన చంద్రయ్య, ఉప సర్పంచ్ పల్లా గోవర్ధన్,మాజీ సర్పంచ్ దొంతిరెడ్డి వెంకట్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ తరి సైదులు, వార్డు సభ్యురాలు పసుల శైలజ, గ్రామ పెద్దలు మొండికత్తి కిరణ్ కుమార్, ఇంద్రపల్లి సతీష్, శీలం జగన్, బోర వెంకన్న, తరికోప్పుల పవన్, సాయి కుమార్,సతీష్, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## భోగి మంటలు రకరకాల ఆచారాలు

**సుగంధ ద్రవ్యాలను వేయడం మంచిది**

విజయవాడ: సంక్రాంతి పండుగకు ముందు రోజు వచ్చే పండుగ భోగిగా భావిస్తారు. ఈ భోగి పండుగ రోజును భోగభాగ్యాలు ఇచ్చే విశేషమైన పర్వదినంగా భావిస్తారు. ఈ పండగ రోజున అందరూ తెల్లవారుజామునే నిద్రలేచి భోగి మంటలు వేస్తారు. భోగి పండుగ రోజు పిడకలు వేసి మంటలు వేస్తారు. గోదావరి జిల్లాలతో పాటు తెలుగు రాష్ట్రాల్లో భోగిమంటలు వేయడం ఆనవాయితీ. కొందరు పాతవస్తువులు ఇందులో వేసి పీడ వదులుతుందని నమ్ముతారు. అయితే భోగి మంటల్లో కొన్ని పదార్థాలను ఒక మూటగా కట్టి వేయడం వల్ల ఏడాదంతా శుభ ఫలితాలు కలుగుతాయని.. సకల పీడలు దరిద్రాలు పోతాయని పండితులు చెబుతున్నారు. మనలో చాలా మందికి భోగి మంటలు ఎందుకు వేస్తారో తెలియదు. ఎప్పటి నుంచో వస్తున్న ఆచారం కాబట్టి పాత వస్తువులు, చెత్తా చెదారం వేసి వీధుల్లో మంటలు పెడతారు. కానీ పురాణాల ప్రకారం భోగి మంటల వెనుక ఒక కథ ఉంది. అదేమిటంటే.. పూర్వం రురువు అనే రాక్షసుడు ఉండేవాడట. ఆ రాక్షసుడు బ్రహ్మదేవుడి గురించి కఠోర తపస్సు చేయగా.. బ్రహ్మదేవుడి కరుణించి ప్రత్యక్షమయ్యాడట. ప్రత్యక్షమై నీ కోరిక ఏంటో చెప్పమని రురువు రాక్షసుడిని అడిగాడట. అప్పుడు ఆ రాక్షసుడు తనకు మరణం లేకుండా వరం ఇవ్వమని బ్రహ్మదేవుడిని అడిగాడట. ఆ కోరికను బ్రహ్మదేవుడు అంగీకరించలేదట. అప్పుడు ఈ రాక్షసుడు ఎవరైనా 30 రోజుల పాటు ఇంటి ముందు గొబ్బెమ్మలు పెట్టి, అవి బాగా మంటగా వేసి ఆ మంటల్లో నన్ను తోస్తేనే మరణించేలా వరం ఇవ్వండి అని బ్రహ్మదేవుడిని కోరాడట. దానికి బ్రహ్మదేవుడు అంగీకరిస్తాడట. అలా రాక్షసుడు మిగిలిన సమయాల్లో మరణించకుండా వరం పొందుతాడట. ఆ వర గర్వంతో దేవతలందరినీ ఎంతో ఇబ్బంది పెట్టేవాడట. ఆ బాధలు భరించలేని దేవతలు అందరూ ఏకమై ధనుర్మాసంలో 30 రోజుల పాటు ఇంటిముందు గొబ్బెమ్మలు పెట్టి.. వాటిని బాగా ఎండిన తర్వాత మంట వేసి.. ఆ మంటలో రురువు రాక్షసుడిని తోస్తారట. అలా ఆ రాక్షసుడి పీడ విరగడైందని.. అప్పటి నుంచి భోగి పండుగ రోజు భోగి మంటలు వేసుకోవడం ఆచారంగా వస్తోందని ఒక కథనం. అంతే కాకుండా ఈ భోగి మంటలు వేయడం వెనుక వైజ్ఞానిక రహస్యం కూడా ఉంది. అదేమిటంటే రురువు అంటే సూక్ష్మక్రిమి అని కూడా అర్థం వస్తుంది. కాబట్టి భోగి మంటలు చలికాలంలో వాతావరణంలో ఉండే సూక్ష్మక్రిములన్నీ తొలగిపోవడానికి తోడ్పడతాయనే సందేశం కూడా అందిస్తుంది. అలాగే మనలోని చెడు గుణాలన్నింటినీ కూడా పండుగ రోజు భోగి మంటల్లో కాల్చేయాలని కూడా చెబుతారు. క ఎర్రటి వస్త్రం తీసుకని అందులో కొంచెం కర్పూరం, కొన్ని తెల్ల ఆవాలు, రెండు గోమతి చక్రాలు ఉంచాలి. ఆ ఎర్రటి వస్త్రాన్ని బాగా మూటకట్టి భోగి మంటల చుట్టూ 3 ప్రదక్షిణలు చేసి.. ఆ మూటను భోగి మంటలో వేయాలి.

## పకృతి వ్యవసాయం పై అవగాహన సదస్సు

**నడిగూడెం,జనవరి 13, మన సాక్షి:**



నడిగూడెం మండలం రామాపురంకు చెందిన రైతు ఏనుగుల వీరాంజనేయులు వ్యవసాయ క్షేత్రంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సేంద్రియ వ్యవసాయ ఉత్పత్తులు నెట్ సర్ఫ్ ప్రోడక్ట్ సెట్టు , రేపాపు, స్టీమ్ రిచ్ ప్రాజెక్ట్ పై అవగాహన కల్పించి, ఫీల్డ్ డెమో చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో. కంపెనీ ప్రతినిధులు. నార్ల వేమనారెడ్డి ,కంబాల సైదులు ,శైలజ , భూక్య మోతిరాం, ఏనుగుల ఏలేశ్వరావు , వీరాంజనేయులు యాతాకుల గోపి తదితరులు,, కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు రహదారి మహోత్సవాలు



**కొడంగల్,జనవరి 13,మన సాక్షి:**

కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్ మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం స్థానిక ఎస్సై రాజ్ కుమార్ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు రహదారి మహోత్సవా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ, ప్రజలు రోడ్డుపై వెళ్లేటప్పుడు హెల్మెంట్ ను ధరించాలని రోడ్డుపై అతివేగం ప్రాణాలకే ప్రమాదం అని తెలిపారు. రోడ్డుపై నడిపే వాహనదారులు ప్రతి ఒక్కరు హెల్మెంట్ ధరించితమ ప్రాణాలను కాపాడాలని అన్నారు. రోడ్డుపై వాహనాలు నడిపేటప్పుడు తమ కుటుంబాలను దృష్టిలో పెట్టుకొని జాగ్రత్తగా వాహనాలు నడపాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్సై రాజ్ కుమార్, మాజీ ఎంపీపీ నర్సింగ్ బౌన్ , పోలీస్ సిబ్బంది, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం



**మిర్యాలగూడ శాసనసభ్యులు పాత్ర లక్ష్మారెడ్డి**

**మిర్యాలగూడ, జనవరి 13, మన సాక్షి :**

పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక ఎస్వి గార్డెన్స్ ఫంక్షన్ హాల్ లో నియోజకవర్గ వ్యాప్తంగా 600 మంది లబ్ధిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేద ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని అన్నారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందజేసే విధంగా కృషి చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల వేణుగోపాల్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు చిలుకూరి బాలు, శాగ జలంధర్ రెడ్డి, మొలల అమృత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published and Owned by MALLE NAGI REDDY Printed at LAXMI PUBLICATIONS H.No. 28-891/9, Journalist Colony, Chinthapally X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana.and Published at H.no.. 28 - 891/9, Chinthapally Bypass X Road, Miryalagda, Dist: Nalgonda-508207, Telangana."Editor: MALLE NAGI REDDY. RNI NO. TELTEL/2022/83470. Cell: 9666924232. gmail Id: manasakshi.in@gmail.com.